సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ఆదివారం | 30 మార్చి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 158
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం చైత్ర సుద్ధ పాడ్యమి మ.2.44, రేవతి సా.6.43 వర్జ్యం ఉ.7.30 నుంచి 9.00 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.28 నుంచి 5.15 వరకు

# ఛత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

● సుక్మా జిల్లాలో ఘటన ● 16 మంది మావోయిస్టుల మృతి ● మృతదేహాలు తరలింపు
● పక్కా సమాచారంతో పోలీసులు కూంబింగ్ ● భారీగా ఆయుధ సామాగ్రి స్వాధీనం

దండకారణ్యంలో శనివారం ఉదయం భారీ ఎన్కౌంటర్ జరిగింది. ఛత్తీస్గఢ్లోని సుక్మా జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 16 మంది మావోయిస్టులు మృుఎతి చెందారు. స్థానిక గోగుండా కొండపై మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న సమాచారంతో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఈక్రమంలో మావోయిస్టులు కాల్పులకు దిగారు. ఎదురుకాల్పులు జరిపిన పోలీసులు 16 మందిని హతమార్చారు. ఇద్దరు భద్రతా సిబ్బందికి గాయాలయ్యాయి. కెర్లపాల్ పోలీస్స్టేషన్ పరిధిలో కాల్పులు చోటుచేసుకున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.


6లో

## ఉగాది శుభాకాంక్షలు



పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సూర్య శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

## మోడీపై ట్రంప్ ప్రశంసలు


6లో

### తెలివైన వ్యక్తి అంటూ కితాబు

అమెరికా-భారత్ మధ్య వాణిజ్య చర్చలు చాలా బాగా జరుగుతున్నాయని తెలిపారు. ఇక ఈ సందర్భంగా ప్రధాని మోడీని ట్రంప్ ప్రశంసించారు. మోడీ తెలివైన వ్యక్తి అంటూ కితాబు ఇచ్చారు. మోడీ మంచి స్నేహితుడని పేర్కొన్నారు.

## విదేశీ విద్యార్థులపై అమెరికా మరో బాంబు


6లో

● వందల మంది విద్యార్థుల వీసాలను రద్దు ● దేశాన్ని వీడాలని లేదంటే బలవంతంగా తరలిస్తామని ప్రకటన

అమెరికాలో విదేశీ విద్యార్థులపై డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం మరో బాంబు వేసింది. వందల మంది విద్యార్థుల వీసాలను రద్దు చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది.

## ఆయుధాలు మార్చు తీసుకురావు

● సుక్మా ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా కీలక వ్యాఖ్యలు ● ఆయుధాలు, హింస మార్పుని తేవని మావోలకు హితవు

ఛత్తీస్గఢ్ దండకారణ్యం వరస ఎన్కౌంటర్లతో నెత్తురోడుతోంది. వరసగా భద్రతా బలగాల దాడుల్లో మావోయిస్టులు మరణిస్తున్నారు. తాజాగా, శనివారం సుక్మా జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో 16 మంది మావోయిస్టులు మృుఎతి చెందారు.


6లో

## మోస్ట్ పవర్‌ఫుల్ లీడర్స్ మన సీఎంలు

### జాతీయ ర్యాంకుల్లో తెలుగు సీఎంలు టాప్


6లో

ఎం రేవంతడ్డి అంటే లోకల్ అనుకుంటివా. లే. నేషనల్. తెలంగాణలో సౌండ్ చేస్తే.. దేశమంతా రీసౌండ్ రావాలె. అట్లుంటది రేవంత్తోని. దేశంలోకే అత్యంత శక్తివంతుల్లో ఒకరిగా నిలిచారు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంతడ్డి. 2025 ఏడాదికి గాను ఇండియన్ ఎక్స్ప్రెస్ రిలీజ్ చేసిన 100 మంది అత్యంత శక్తివంతుల జాబితాలో 28వ స్థానంలో నిలిచారు.



## ఏప్రిల్ 6న పంబన్ బ్రిడ్జి ప్రారంభం

● ఆరంభించి జాతికి అంకితం చేయనున్న మోడీ..! ● సోషల్ మీడియాలో వెల్లడించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

కొత్త వంతెన ఎలక్ట్రోమెకానికల్ వ్యవస్థ ద్వారా నిర్వహించబడుతుంది. దీనివల్ల సముద్రంలో ఓడల రాకపోకలకు సులభతరం అవుతుంది. ఓడ వచ్చే సమయానికి వంతెనను పైకి లేపుతారు. వంతెనను ఎత్తడానికి 5 నిమిషాల సమయం పడుతుంది.


6లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లు

● భవిష్యత్ అవసరాలకు తగినట్లు విస్తరణ, నూతన రోడ్లు నిర్మించాలి ● హెచ్ఆర్డీసీఎల్ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా అనుసంధాన (లింక్) రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.


2లో

## కుల వృత్తులు కాపాడండి

● మట్టి పాత్రలు వాడండి.. ఆరోగ్యాన్ని రక్షించుకోండి ● మంత్రి పొన్నం ప్రభాకర్


2లో

మట్టి పాత్రలతో ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని, దీంతో కుల వృుఎత్తులకు చేయూతనిచ్చి, వారిని ఆదుకోవాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## బీసీల జనాభా తగ్గించారు

● ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి ● రేవంత్ ప్రభుత్వంపై కవిత ఫైర్

బీసీల బిల్లులను కేంద్రం ప్రభుత్వం ఆమోదించేలా బీజేపీ నేతలు ఒత్తిడి తేవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.


2లో


## ఇది విప్లవాత్మకమైన మార్పు

● పేద ప్రజల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్ద పీట ● చరిత్రలోనే ఇది చారిత్రాత్మక ఘట్టం ● భారతదేశంలోనే మొట్ట మొదటిసారిగా తెలంగాణా నుండి మొదలు ● చౌక ధరల దుకాణాలలో బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులు ● డీలర్ల కమిషన్ పెంపుకు యోచన ● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సన్న బియ్యం పంపిణీ పథకం స్వతంత్ర భారత దేశంలోనే విప్లవాత్మకమైన మార్పు అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. ప్రజలకు పూర్తి స్థాయిలో ఆహారభద్రత కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇంతటి సాహసోపేత నిర్ణయం తీసుకుందని ఆయన పేర్కొన్నారు.


2లో

## అంతా ఇంతే!




## ప్రజాస్వామ్య ప్రక్రియపై కేంద్రం చిన్నచూపు

● పార్లమెంటులో చర్చలను నివారించే ప్రయత్నాలు ● అందు తగ్గట్టు అనేక వ్యూహాలు ● కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా ఆరోపణలు


6లో

పార్లమెంటులో సరైన చర్చలు జరగకుండా భాజపా అడ్డుకుంటోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకా గాంధీ విమర్శించారు. చర్చలను ఏలాగైనా నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ వ్యూహాలు పన్నుతోందన్నారు. పార్లమెంటు బయట మీడియాతో మాట్లాడిన ప్రియాంక.. ప్రజాస్వామ్య ప్రక్రియను కేంద్రం చిన్నచూపు చూస్తోందని దుయ్యబట్టారు. గత కొన్ని పార్లమెంటు సమావేశాలను గమనిస్తున్నా. ఏవిధంగానైనా చర్చలను అడ్డుకుకోవడమే వారి విధానంగా కనిపిస్తోంది.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి ● 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సి వస్తుందని 9వ షెడ్యూల్ నాటకం ● 96 కుల సంఘాలు - 30 బి.సి సంఘాల సమావేశంలో అఖిల పక్ష నేతలు ● హాజరైన బీసీ నేత ఎంపీ ఆర్.కృష్ణయ్య, మాజీ స్పీకర్ మధుసూధనాచారి, వకులాభరణం, ఎల్ రమణ తదితర బీసీ నేతలు ● 42% రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ ఏర్పాటు చేస్తూ రాజారామ్ యాదవ్ ప్రకటన

కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం గౌరవమున్న, బీసీల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే స్థానిక సంస్థలు- విద్యా, ఉద్యోగ రంగాలలో బీసీలకు 42% రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని బీసీ సంఘాల నేతలు ముక్త కంఠంతో డిమాండ్ చేశారు.


వివరాలు-2లో

## మయన్మార్‌లో ఆగని విలయం

● కలవరపెడుతున్న ఆఫ్టర్ షాక్స్! ● శనివారం కూడా మరిన్నిసార్లు భూ ప్రకంపనలు ● ఆందోళనలో ప్రజలు

భూవిలయంతో వణికిపోయిన మయన్మార్ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి. శుక్రవారం అత్యంత తీవ్రతతో పలుసార్లు కంపించగా.. శనివారం కూడా ప్రకంపనలు వస్తున్నాయి. ఉదయం 11.53 సమయంలో 4.3తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి, తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు భారత్లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. భూకంప బాధిత దేశాన్ని ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం తమవంతు సాయాన్ని పంపిస్తున్న సమయంలో తాజా ప్రకంపనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి.


6లో



# ప్రతిఫలిస్తున్న గ్రామ అభివృద్ధి సభల సంకల్పం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రామాల అభివృద్ధి స్వరూపం మార్చాలనే దృఢమైన సంకల్పంతో ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ చొరవతో ఈ నెల 28వ తేదీన మొగల్తూరు, పెనుగొండ గ్రామాల్లో చేపట్టిన గ్రామ అభివృద్ధి సభల ప్రతిఫలాలు వెంటనే కనిపిస్తున్నాయి. రెండు సభల్లోనూ గ్రామస్థులు పాఠశాలలను బాగు చేయాలని కోరారు. దీనికి సంబంధించి అధికారులకు వినతులు అందజేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఉప ముఖ్యమంత్రివర్యుల దృష్టికి తీసుకువెళ్ళారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పవన్ కళ్యాణ్ మొగల్తూరు, చెరుకుపల్లి హైస్కూల్స్ అభివృద్ధి అంశం తెలియచేశారు. నారా లోకేష్ దిశా నిర్దేశంతో అధికారులు సత్వరం స్పందించారు. మొగల్తూరు జడ్పీ హైస్కూలు సమగ్ర అభివృద్ధికి రూ. 1.71 కోట్లు, పెనుగొండ మండలం, చెరుకువాడ జడ్పీ హైస్కూలు అభివృద్ధి కోసం రూ. 1.49 కోట్లతో విద్యాశాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అభివృద్ధి సభలో పాఠశాలలను బాగు చేయాలని ప్రజల నుంచి వినతులు అందిన వెంటనే మన బడి మన భవిష్యత్తు కార్యక్రమం కింద విద్యా శాఖ అధికారులు రెండు పాఠశాలలను సందర్శించి, అక్కడ పెండింగ్ లో ఉన్న పనులు, కావాల్సిన సౌకర్యాలను గుర్తించారు. దీనికి సంబంధించి వెనువెంటనే ఆయా పనులకు ఎంత మేర నిధులు అవసరమవుతాయో ప్రతిపాదనలు సిద్ధం చేసి, నివేదికలు పంపారు. త్వరలోనే ఈ రెండు పాఠశాలల్లోనూ అభివృద్ధి పనులు మొదలు కానున్నాయి. నరసాపురం ఎమ్మెల్యే శ్రీ బొమ్మిడి నాయకర్ గారు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఈ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు సహకరించనున్నారు.

## గ్రీన్ ఎనర్జీ కారిడార్ నిర్మాణానికి

# కేంద్ర ప్రభుత్వ సహాయం అవసరం

- ఇంటర్ స్టేట్ ట్రాన్స్ మిషన్ ఛార్జీలను తగ్గించాలి
- పునరుత్పాదక ఇంధన యూనిట్లకు త్వరితగతిన అనుమతులివ్వాలి
- ఆంధ్రప్రదేశ్ కు ఐదు లక్షల పీఎం కుసుమ్ పంపు సెట్లు కేటాయించాలి
- విద్యుత్ శాఖ మంత్రుల సమావేశంలో కేంద్రాన్ని కోరిన మంత్రి గొట్టిపాటి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే గ్రీన్ ఎనర్జీ కారిడార్ కు కేంద్రం సహాయం చేయాలని కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ కు మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజ్ఞప్తి చేశారు. ఇంధన శాఖ కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ అధ్యక్షతన వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంధన శాఖ మంత్రులు లక్నోలో శనివారం సమావేశం అయ్యారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో డిస్కంలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి., డిస్కంలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం తీసుకుంటున్న చర్యల్ని కేంద్ర సహాయ మంత్రికి వివరించారు. గడిచిన ఐదేళ్లలో ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ రంగం సర్వనాశనం అయ్యిందని గొట్టిపాటి కేంద్రానికి వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.50,000 కోట్ల అప్పుల భారం డిస్కంలపై పడినట్లు తెలిపారు. జగన్ ప్రభుత్వంలో డిస్కంలకు రావాల్సిన సబ్సిడీలను కూడా సకాలంలో చెల్లించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 11,352 కోట్లు డిస్కంలకు చెల్లించి వాటికి పునర్జీవం పోసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అంతే కాకుండా ఈ ఏడాది ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కూడా రూ.13,000 కోట్లకు పైగా విద్యుత్ రంగానికి కేటాయించామని తెలిపారు. డిస్కంలను అప్పుల ఊబిలో నుంచి బయట పడేసేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు. రాయలసీమ జిల్లాల్లో ఏర్పాటవుతున్న పునరుత్పాదక ఇంధన యూనిట్లలో ఉత్పత్తి అయిన విద్యుత్ ను ఉత్తరాంధ్ర వరకు వాడుకునేలా సరఫరా చేసేందుకు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే గ్రీన్ ఎనర్జీ కారిడార్ కు, బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్ట్ లకూ ఆర్థిక సహాయం చేయాలని కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ ను ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి కోరారు. అదే విధంగా ఇంటర్ స్టేట్ ట్రాన్స్ మిషన్ () ఛార్జీలను తగ్గించాలన్నారు. ఛార్జీల తగ్గింపుతో ట్రాన్స్ కో బలోపేతం అవుతుందని తద్వారా రాష్ట్ర ఇంధన రంగానికి పునర్వైభవం వస్తుందని గొట్టిపాటి తెలిపారు. అదే విధంగా ఇంధన సర్దుబాటు ఛార్జీల అమలు నిర్ణీత సమయంలో అమలయ్యే విధానాలతో పాటు పలు అంశాలకు సంబంధించి... ఏపీ ఈఆర్సీ చట్టాన్ని ప్రజలకు ఇబ్బందులు లేకుండా సంస్కరించే చర్యలు చేపట్టాలని కేంద్ర సహాయ మంత్రిని కోరారు. దీనితో పాటు పునరుత్పాదక విద్యుత్ రంగానికి గేట్ వేగా నిలవాలనుకుంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో... సోలార్, సీబీజీ వంటి పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్లకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలన్నారు. అన్నదాతకు ఇబ్బందులు తొలగించేందుకు పీఎం కుసుమ్ పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కు ఐదు లక్షల వ్యవసాయ పంపుసెట్లు కేటాయించాలని కేంద్ర సహాయం మంత్రి శ్రీపాద యశోనాయక్ కు మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు రాష్ట్ర విద్యుత్ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపైనా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ వినతులుపై కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. వివిధ రాష్ట్రాల ఇంధన మంత్రులు తమ అభిప్రాయాలను ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంధన శాఖ మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

## ఓట్ల కోసం అన్నీ ఫ్రీ అంటున్నారు

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అప్పులు తీర్చే మార్గాలు చూపకపోతే కొత్తగా అప్పులు ఇవ్వని పరిస్థితి రావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. ప్రాముఖ్యత, సవాళ్లు, ప్రభావంపై విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అన్నీ ఫ్రీ.. ఫ్రీ.. అంటూ ఓట్ల కోసం జనాన్ని ఆకట్టుకుంటున్నారు. జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితికి తెలుగు రాష్ట్రాలను తెచ్చారు. అప్పులు అనేవి ఫ్రీగా రావనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకొస్తున్నారు. పరిధికి మించి అప్పులు చేస్తే అప్పులు కూడా పుట్టని స్థితికి వస్తారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి అప్పులు చేసే విధానం రావాలి. ఏపీ, తెలంగాణ నేతలు పరిస్థితులు గమనించాలి. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులపై పాలకులు దృష్టి పెట్టాలి. భావితరాల గురించి ఆలోచించాలి. విద్య, వైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూడదు. మన భవిష్యత్తుకు మనమే ఓటు వేస్తున్నామనే విషయాన్ని ప్రజలు గమనించాలని వెంకయ్యనాయుడు అన్నారు.

## రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రజలందరికీ విశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు మంత్రి కందుల దుర్గేష్. తెలుగువారికి ఉగాది పండుగ కొత్త సంవత్సరానికి నాంది పలికే రోజు అన్నారు. ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ గొప్ప ప్రారంభం కావాలని భగవంతున్ని ప్రార్థించానని తెలిపారు. ఈ సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో భగవంతుడు శ్రేయస్సును, అమితమైన సంతోషాన్ని, అష్టైశ్వర్యాలను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకున్నాను అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు.

# పిఠాపురంలో మారుతున్న రాజకీయ సమీకరణలు

- వర్మ పట్ల పెరుగుతున్న మద్దతు
- ఏ పదవి రాకపోవడంతో వర్మ అభిమానుల్లో ఆందోళన
- అప్రమత్తమైన పవన్
- వర్మ విమర్శలే పదవికి ఆటంకాలయ్యాయని టీడీపీ వర్గీయుల అభిప్రాయం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో రాజకీయాల్లో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. కూటమి ప్రభుత్వం కొలువు తీరి పది నెలలు పూర్తవుతోంది. మూడు పార్టీలు కూటమిగా కొనసాగుతూనే తమ బలం పెంచుకునే వ్యూహాలకు పదును పెడుతున్నాయి. తాజాగా జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో వైసీపీ మెజార్టీ సీట్లు గెలుచుకోవటం తో రాజకీయం కొత్త టర్న్ తీసుకుంటోంది. ఇదే సమయంలో పిఠాపురంలో రాజకీయంగా లెక్కలు మారుతున్నాయి. టీడీపీ నేత వర్మ కు మద్దతు పెరుగుతోంది. ఇక, వర్మకు స్థానికుల నుంచి కొత్త డిమాండ్ వస్తోంది. ఈ పరిణామాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి.

**అమలు కాని హామీ**

పిఠాపురం వర్మ. ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో అందరిలోనూ చర్చగా మారారు. పిఠాపురం లో పవన్ కోసం సీటు త్యాగం చేసిన వర్మకు నాడు ఎమ్మెల్సీ సీటు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన వెంటే తొలి విడతలోనే ఎమ్మెల్సీ స్థానం ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఆ హామీ అమలు కాలేదు. పవన్ గెలిచారు.. డిప్యూటీ సీఎం అయ్యారు. పవన్ సోదరుడు నాగబాబు సైతం ఎమ్మెల్సీ అయ్యారు.. త్వరలో మంత్రి కాబోతున్నారు. అదే తూర్పు గోదావరి జిల్లాకు చెంది న బీజేపీ నేత సోము వీర్రాజు సైతం ఎమ్మెల్సీ అయ్యారు. అయినా.. వర్మకు మాత్రం ఎమ్మెల్సీ గా అవకాశం రాలేదు.. ఎలాంటి పదవి దక్కలేదు.

తాజాగా పిఠాపురంలో జనసేన సభలో నాగబాబు చేసిన వ్యాఖ్యలతో ఒక్క సారిగా వర్మకు నియోజకవర్గంలో మద్దతు పెరిగింది. మారుతున్న లెక్కలు పిఠాపురంలో జరుగుతున్న పరిణామాలతో డిప్యూటీ సీఎం పవన్ అలర్ట్ అయ్యారు. నియోజకవర్గం పైన స్పెషల్ ఫోకస్ పెట్టారు. నియోజకవర్గ పరిధిలో శాంతి భద్రతలతో పాటుగా డెవలప్ మెంట్ కార్యక్రమాల పైన తన కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారు. అయితే, అసలు వర్మకు ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అవుతున్నా పదవి ఎందుకు రాలేదు. ఇప్పటికీ నియోజకవర్గం లో టీడీపీ – జనసేన మధ్య సంధాన కర్త పాత్రకే వర్మ పరిమితం అయ్యారు. వర్మ కు పదవి ఇస్తే పవన్ నియోజకవర్గంలో మరో పవర్ సెంటర్ అవుతుందనే కారణంతోనే దక్కటం లేదా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. వర్మ మాత్రం తాను చంద్రబాబు నాయకత్వంలోనే పని చేస్తానని.. నియోజకవర్గానికి సేవ చేయటమే తనకు అసలైన పదవి అని చెబుతున్నారు.

వర్మ పోటీ చేయాలంటూ ఇటు వర్మ మద్దతు దారులు.. జనసేన వర్గీయుల మధ్య నియోజకవర్గంలో గ్యాప్ పెరుగుతోంది. తాజాగా గొల్లప్రోలు మండలంలో రెండు పార్టీల కేడర్ మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అయితే, పవన్ తాను పిఠాపురం నుంచి పోటీ చేస్తానని ప్రకటించిన రోజున వర్మ మద్దతు దారులు టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్ ను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలే ఇప్పటి వరకు పదవి రాక పోవటానికి కారణమనే చర్చ పార్టీలో ఉంది. ఇక, ఇప్పుడు తాజా రాజకీయ సమీకరణాల వేళ స్థానిక మహిళలు వర్మను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని కోరిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వర్మ 2014లోనూ ఇదే నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. ఇక, ఇప్పుడు వర్మకు నియోజకవర్గంలో పెరుగుతున్న మద్దతు.. తాజా పరిణామాలతో పిఠాపురం రాజకీయం ఆసక్తిని పెంచుతోంది.

## గుర్రపు డెక్కతో ఎరువుల తయారీ

**కలెక్టర్స్ సదస్సులో తన ఆచరణీయ ఆలోచనను ముఖ్యమంత్రికి వివరించిన చదలవాడ**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గుర్రపుడెక్కను పంటలకు అవసరమైన ఎరువుగా మార్చుతూ నూతనత్వానికి నాంది పలికారు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి. వేగంగా వ్యాపిస్తున్న జలపాయను అదుపులోకి తీసుకురావడంతో పాటు, దానిని విలువైన వనరుగా మార్చేందుకు జిల్లా యంత్రాంగం వినూత్న ప్రణాళికను అమలు చేస్తోంది. కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆలోచనను ఆచరణలో పెట్టిన వ్యవసాయ శాఖ వినూత్న ఫలితాలు సాధించేందుకు సిద్ధం అవుతోంది. సాగు కాలువలు, నీటి మడుగులు, తాగునీటి సరఫరా వంటి విషయాలలో అడ్డంకులు సృష్టిస్తూ సమస్యలకు కారణమైన ఈ మొక్కను సేంద్రీయ ఎరువుగా మారుస్తూ రైతులకు, పర్యావరణానికి ప్రయోజనం కలిగించే దిశగా ప్రణాళికలు రూపొందించారు. గుర్రపుడెక్క సాగు కాలువలు, చెరువులు, ఇతర నీటి వనరుల్లో విపరీతంగా పెరిగి, నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడంతో పాటు, మత్స్య పరిశ్రమకు తీవ్ర ఆటంకాన్ని కలిగిస్తోంది. నీటి ఉపరితలాన్ని పూర్తిగా కప్పేయడం వల్ల ఆక్సిజన్ స్థాయిలు తగ్గి చేపలు మరణించడమే కాకుండా, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల వ్యాప్తికి అనుకూల వాతావరణాన్ని కల్పిస్తోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ నాగరాణి స్వయం పర్యవేక్షణలో గుర్రపుడెక్కను ఎరువుగా మార్చే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. 7–8 వారాల్లో పూర్తయిన ఎరువు నల్లని రంగుతో మృదువైన గుళికలుగా తయారవుతుంది. దీనికి ప్రత్యేకమైన భూసుగంధం ఉంటుంది, ఇది ఎరువు పరిపక్వతను సూచించే ముఖ్య లక్షణం. తయారైన కంపోస్ట్లో ఉన్న పోషకాల విలువ ఎరువును అధిక స్థాయిలో ఉత్పాదకత కలిగించేలా చేస్తుంది.

## నేటితో ముగియనున్న చేనేత ఎగ్జిబిషన్

- ఇప్పటి వరకు రూ. 50 లక్షల చేనేత వస్త్రాల అమ్మకాలు
- నగర ప్రజల నుంచి విశేష ఆదరణకు ధన్యవాదాలు
- చేనేతలకు ప్రభుత్వం అవసరమైన సహకారాన్ని అందిస్తున్నది.
- ఆదివారంతో ముగియనున్న చేనేత ఎగ్జిబిషన్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చేనేత ఎగ్జిబిషన్ కు విశేష ఆదరణ లభించడం హర్షనీయమని రాష్ట్ర చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి అన్నారు. విజయవాడ పట్టణంలోని శేషసాయి కళ్యాణమండపంలో ప్రదర్శిస్తున్న చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాల్స్ ను శనివారం అధిక సంఖ్యలో ప్రజలు సందర్శించారని చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి మాట్లాడుతూ నగర ప్రజల ఆదరణతో ఇప్పటి వరకు రూ. 50లక్షల అమ్మకాలు జరగాయని, అందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారంతో చేనేత ఎగ్జిబిషన్ ముగియనుందని, పట్టణ వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అందరికీ అందుబాటు ధరలో మన్నికైన చేనేత వస్త్రాలు ఎగ్జిబిషన్ లో ప్రదర్శనలో ఉన్నాయన్నారు. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, వులగర్త, బందరు, మంగళగిరి చీరలు మరియు డ్రెస్ మిటిరీయల్స్, చీరాల చీరలు, డ్రెస్ మెటీరీయల్స్, వెంకటగిరి, ధర్మవరం, మదనపల్లి, ఎమ్మిగనూరు, గద్వాల్, కాంచీపురం, పోచంపల్లి, చీరల స్టాల్స్, తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూకాశ్మీర్, బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ లకు చెందిన 89 స్టాల్స్ ప్రదర్శనలో ఉన్నాయన్నారు. ప్రతీ ఒక్కరూ చేనేత వస్త్రాలను ఆదరించాలని ఆమె పిలుపునిచ్చారు. చేనేత వస్త్రాల అమ్మకాల ప్రోత్సాహకంలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. నేతన్నలకు ఏడాదిపాటు పని కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదన్నారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెటింగ్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి అన్నారు.

# మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలకి పాల్పడిన కేసు

అమరావతి: మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలకి పాల్పడిన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి న్యాయస్థానాల ద్వారా కఠిన శిక్షలు విధించడం జరుగుతుందని డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. మహిళలు, చిన్నారులపై జరిగే దాడులను ఉక్కుపాదంతో అణచివేస్తామని అన్నారు. విజయనగరం, చిత్తూరు, తిరుపతి జిల్లాల పరిధిలో చిన్నారులపై జరిగిన అఘాయిత్యాల కేసుల్లో (పోక్సో ) నిందితులకు శిక్షలు పడ్డాయని తెలిపారు. అలానే అన్నమయ్య, పల్నాడు జిల్లాల్లో వివిధ హత్య కేసుల్లో 5గురు నిందితులకు కోర్టులు యావజ్జీవ శిక్షలు విధించాయని తెలిపారు. మహిళలు, చిన్నారులపై నేరాలను నివారించడానికి ఐజీ ర్యాంకు స్థాయి అధికారి నేతృత్వంలో ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్'ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళల, చిన్నారుల భద్రతకు శక్తి యాప్ అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 164 శక్తి టిమ్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

విజయనగరం జిల్లా పోలీసు అధికారులు ఛేధించిన పోక్సో కేసు వివరాలు:

క్రైమ్ నంబర్:86/2021 విజయనగరం మహిళా పోలీస్ స్టేషన్

విజయనగరం పట్టణం, గోకపేటకు చెందిన 19 సంవత్సరాల సన్యాసిరావు అలియాస్ సిద్దు, వయస్సు 19 సంవత్సరాలు. ఫేస్ బుక్ లో పరిచయమైన 16 సంవత్సరాల బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసంచేసి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడి గర్భవతిని చేసాడు. నేరం రుజువు కావడంతో పోక్సో కోర్టు నిందితుడు కంది సన్యాసిరావుకు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.10,500 జరిమానా విధించింది. ఈ కేసులో బాధితురాలికి రూ.2 లక్షల నష్ట మంజూరు చేయాలని అధికారులను ఆదేశించిన పోక్స్ కోర్టు న్యాయమూర్తి 28.03.2025 న తీరు వెల్లడించారు.

చిత్తూరు జిల్లా పోలీసు అధికారులు ఛేధించిన పోక్సో కేసు వివరాలు:


క్రైమ్ నంబర్: 17/2022 చిత్తూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్

చిత్తూరు జిల్లా, గుడిపాల మండలం, చిత్తపార గ్రామానికి చెందిన కె. దినేష్ కుమార్ చిత్తూరు పట్టణానికే చెందిన మైనర్ బాలికతో పరిచయం పెంచుకుని, లైంగిక కోరికలను తీర్చమని బాలికను కోరగా ఆ బాలిక నిరాకరించడంతో 31.01.2022 వ తేదీన మిట్టూరులోని తన స్నేహితుడి ఇంటికి తీసుకువెళ్ళి కూల్ డ్రింక్ లో మత్తు మందు కలిపి అత్యాచారం చేసి 01.02.2022వ తేదీన తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి తీసుకెళ్లి వివాహం చేసుకున్నాడు. బాలిక తల్లి పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు కంప్లైంట్ ఇవ్వగా నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి ఐపీసీ సెక్షన్ 363 క్రింద 7 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 1,000/- జరిమానా మరియు పోక్సో చట్టంలోని 3 (ఎ) అండ్ 4 క్రింద జీవిత ఖైదు (సహజ జీవితాంతం) రూ.2,000/- జరిమానా మరియు బాల్య వివాహ నిషేధ చట్టంలోని సెక్షన్ 9 క్రింద 2 ఏళ్ల కఠిన కారాగార శిక్ష రూ.2,000/- జరిమానా, 28-03-2025 న శిక్ష విధించిన పోక్సో కోర్టు న్యాయమూర్తి.

తిరుపతి జిల్లా పోలీసు అధికారులు ఛేధించిన పోక్సో కేసు వివరాలు:

క్రైమ్ నంబర్: 104/2019. నాయుడుపేట పోలీస్ స్టేషన్.

మైనర్ బాలికపై అత్యాచారయత్నం కేసులో 60 సంవత్సరాల నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు 22 వేల రూపాయల జరిమానా విధించిన




పోక్సో న్యాయస్థానం. నాయుడుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరాం నగర్ నందు నివసించే ఫిర్యాది తన భర్త ముగ్గురు. చిన్న కుమార్తెలతో నివాసం ఉండేది. రంజాన్ సెలవుల నిమిత్తమై ఇంటికి వచ్చి తన తమ్ముడితో ఆడుకుంటున్న చిన్నారిపై 28.04.2019వ తేదీన అదే వీధిలో నివాసముంటున్న కరియం వెంకయ్య తన ఇంటికి పిలిచి అత్యాచారయత్నానికి పాల్పడబోగా చిన్నారి కేకలు వేయడంతో పక్క ఇంటిలో నివసిస్తున్న అంకయ్య చూసి వారించగా నిందితుడు పాపని బయటకు పంపించడం జరిగింది. 29.04.2019 పాప తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపిచడం జరిగింది. నిందితుడి మీద నేరం రుజువు కావడంతో 27.03.2025వ తేదీని నిందితునికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 22 వేల రూపాయల జరిమానా విధించిన పోక్సో న్యాయస్థానం.

పల్నాడు జిల్లా పోలీసు అధికారులు ఛేధించిన బాలుడు హత్య కేసు వివరాలు:

క్రైమ్ నంబర్: 119/2021 ముపాళ్ల పోలీస్ స్టేషన్...

సత్తెనపల్లి సబ్ డివిజన్, ముప్పాళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన పఠాన్ మహమ్మద్ అఫ్రిది (16 సంవత్సరాలు) బాలుడి హత్య కేసులో ఏ1 షేక్ పెద్ద బాజీకు యావజ్జీవ కారాగార శిక్ష మరియు 10 వేల జరిమానా విధించిన సెషన్స్ జడ్జ్ కోర్టు గుంటూరు.

అన్నమయ్య జిల్లా పోలీసు అధికారులు ఛేధించిన హత్య కేసుల వివరాలు:

క్రైమ్ నంబర్: 10/2020 పెనగలూరు పోలీస్ స్టేషన్...

ఇనుప రాడ్డుతో కొట్టి చంపిన కేసులో ముద్దాయికి జీవితఖైదు, 2 వేల జరిమానా విధించిన అన్నమయ్య జిల్లా, రాజంపేట 3వ అదనపు జిల్లా కోర్టు. ఇంటి వద్ద చెత్త తీసే విషయమై ఇద్దరి అన్నదమ్ముల మధ్య జరిగిన వివాదం హత్యకు దారితీసింది. 28.01.2020 పెనగలూరు మండలం, ఓబిలి గ్రామంలో చెత్త తీసే విషయమై బుర్రకట్ల మహేశ్వరయ్య అతని అన్న ఈశ్వరయ్యల మధ్య జరిగిన వివాదం హత్యకు దారితీసింది. అన్నదమ్ముల మధ్య మాటా, మాటా పెరగడంతో బుర్రకట్ల ఈశ్వరయ్య అతని తమ్ముడు మహేశ్వరయ్యపై ఇనుప రాడ్డుతో తలపై దాడిచేయడంతో తీవ్ర రక్తస్రావమై మహేశ్వరయ్య మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. సైంటిఫిక్ ఎవిడెన్స్ అధారంగా కోర్టు ముద్దాయికి శిక్ష విధించింది.

క్రైమ్ నంబర్: 179/2014... మదనపట్టణం టూ టౌన్ పోలీస్ స్టేషన్....

మదనపల్లి పట్టణం టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 2014వ సంవత్సరంలో హత్యగావింపబడ్డ పూల వెంకటచలపతి హత్య కేసులో నిందితులు ఏ1 ధనేశ్వర్ రెడ్డి, ఏ2 రామిశెట్టి కిషోర్, ఏ4 దాసారు గంగాధర్, ఏ5 నాగతాత మల్లిఖార్జున, ఏ6 మలిగి సురేంద్రరెడ్డిలకు జీవిత ఖైదు, మరియు ఒక్కొక్కరికి 20 వేల రూపాయల జరిమానా విధించిన అన్నమయ్య జిల్లా మదనపల్లి 2వ కోర్టు. ఏ1 ధనేశ్వర రెడ్డి, ఏ3 అమర్నాథ్ లు కేసు విచారణ కొనసాగుతుండగా హత్యలకు గురయ్యారు.

సెక్సువల్ అఫెండర్స్ రిజిస్టర్:

మహిళలపై పదే పదే అఘాయిత్యాలు, హత్యలకు పాల్పడే వారిని గుర్తించి వారిపై నిఘా పెట్టడం, రౌడీషీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందని డీజీపీ హెచ్చరించారు. త్వరలోనే సెక్సువల్ అఫెండర్స్ రిజిస్టర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పెట్టి అఫెన్సెస్ కు పాల్పడేవారి పట్ల కఠినంగ వ్యవహరించనున్నట్లు తెలిపారు. రోడ్లు మీద మహిళలను వేధించడం, వారిని అనుసరించడం, ఆన్ లైన్ ద్వారా అసభ్యకర సందేశాలను పంపించడం, బస్సుల్లో, బహిరంగ ప్రదేశాల్లో అనుచితంగా ప్రవర్తించడం వంటి చర్యలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. సెక్సువల్ అఫెండర్స్ మ్యాపింగ్ అండ్ మానిటరింగ్ ద్వారా ప్రమాదకర వ్యక్తులను ట్రాక్ చేసే సాంకేతిక పరిజ్ఞానాన్ని త్వరలో అందుబాటులోకి తేనున్నట్లుగా వెల్లడించారు. చిన్న నేరాలకు పాల్పడే వారిపై కౌన్సిలింగ్ ద్వారా అవగాహన పెంచి భవిష్యత్తులో పెద్ద నేరాలు చేయకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

మహిళలపై నేరాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి వాటిని మ్యాపింగ్ చేయడం రహదారులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, పార్కులు, కాలనీలు, విద్యాసంస్థలు వంటి ప్రదేశాల్లో భద్రతను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రమాదకరమైన ప్రాంతాల్లో భద్రతను పెంచడానికి ఆధునిక సాంకేతికతను వాడుతున్నట్లు తెలిపారు. డ్రోన్లు, సీసీ టీవీ కెమెరాలు, నేరస్థులను గుర్తించేందుకు ఫేస్ రికగ్నైజేషన్ టెక్నాలజీ, కమాండ్ కంట్రోల్ సెంటర్ల నుండి సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షణ వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పోక్సో మరియు హత్య కేసుల్లో ఆధునికి సాంకేతికతను, సైంటిఫిక్ ఎవిడెన్స్ లను ఉపయోగించి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేసిన ఆయా జిల్లాల ఎస్పీలను, పోలీసు సిబ్బందిని డీజీపీ ఈ సందర్భంగా అభినందించారు.

## పన్నులు చెల్లించండి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 2024–25 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున జిఎస్టి, వ్యాట్ కట్టవలసిన అందరు తప్పనిసరిగా రాబోయె రెండురోజులలో జమ చేయాలని సేల్స్ టాక్ష చీఫ్ కమిషనర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాలు మార్చి 30 మరియు 31 తేదీల్లో పన్ను చెల్లింపుల కొరకు తెరిచి ఉంటాయి .మార్చి నెల ఆఖరి రెండు రోజులు పన్ను చెల్లింపుదారులు తమ , , మరియు ఇతర పన్నులను సకాలంలో చెల్లించుకునేందుకు ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేయబడ్డాయి.పన్ను చెల్లింపుదారులు ఆన్లైన్ ద్వారా ... వెబ్సైట్ ద్వారా 24/7 చెల్లింపులు జరిపేందుకు సౌకర్యం కల్పించబడింది. గేట్ వే ద్వారా పన్ను చెల్లింపులు సులభంగా పూర్తి చేయవచ్చు.అసిస్టెంట్ కమిషనర్లు మరియు జాయింట్ కమిషనర్లు కార్యాలయాలలో పన్ను చెల్లింపుదారులకు అవసరమైన సహాయం, మార్గదర్శకత, మరియు సందేహ నివృత్తి కోసం అందుబాటులో ఉంటారు.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
30 మార్చి 2025



# సంపాదకీయం

editpage@suryaa.com

ప్రపంచం అంతా అమెరికా అస్థిర ప్రవర్తనతో అతలాకుతలం అయిపోతున్నా, భారత్ మాత్రం తన ఆర్థిక వ్యవస్థను బలపరచుకుం టూనే ఉంది. సామాజిక,రాజకీయ,భౌగోళిక ఘర్షణలు ఎన్ని ఎదురైనా, భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం ఊహించని రీతిలో ఒక గొప్ప ఎకనామిక్ మోడల్ గా రూపొందుతూ ఉంది. తాజాగా విడుదలైన అంతర్జాతీయ ద్రవ్య నిధి గణాంకాల ప్రకారం భారత ఆర్థిక వ్యవస్థ 4.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. 2015 లో 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న ఈ సంఖ్య ఈ పదేళ్ళలో 4.3 ట్రిలియన్ డాలర్స్ అంటే రెట్టింపు వేగంతో దూసుకు పోయింది. ఈ స్థాయి పెరుగుదల ప్రపంచంలోనే నంబర్ వన్ గా ఉన్న అమెరికాకి,ప్రపంచాన్నే ఏలాలని చూస్తున్న చైనాకి కూడా సాధ్యం కాలేదు. మన వృద్ధి రేటు కూడా 105 శాతంగా నమోదైంది. దీనితో మొదటి ఐదు స్థానాల్లో ఒకటిగా భారత్ నిలిచింది.మొదటి నాలుగు స్థానాల్లో అమెరికా,చైనా,జర్మని,జపాన్ లు ఉన్నాయి. ఈ దేశాల వృద్ధి శాతం గమనిస్తే చైనా 76 శాతం,అమెరికా 66 శాతం, జర్మని 44 శాతం,జపాన్ సున్నా శాతంతో ఉన్నాయి. నరేంద్ర మోది అధికారంలోకి వచ్చిన ఈ పదేళ్ళలో భారత్ ఆర్థికంగా బలపడుతుంది అన్నది కాదనలేని సత్యం.

ఈ వృద్ధికి ప్రధానంగా బలమైన బ్యాంకింగ్ వ్యవస్థ, స్టాక్ మార్కెట్ పురోగతి,

## ఇండియా @ 4.3 ట్రిలియన్ డాలర్స్

పెట్టుబడులు, విద్యావంతుల సంఖ్య పెరగడం, స్థిరమైన రాజకీయ వ్యవస్థ, వ్యాపార వాతావరణం, నూతన వ్యాపారస్తుల గణనీయంగా పెరగడం ముఖ్యకారణాలుగా చూడొచ్చు. భారతదేశ బ్యాంకింగ్ రంగం గత దశాబ్దంలో భారీ మార్పులను ఎదుర్కొంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ,హెచ్ డి ఎఫ్ సి, ఐసిసిఐ,కోటక్ మహింద్రా వంటి బ్యాంకులు పెద్ద ఎత్తున వృద్ధి సాధించాయి. బ్యాంకింగ్ రంగంలో నిర్వహణా సామర్థ్యం పెరుగడం, రుణ మాఫీ విధానాల క్రమబద్ధీకరణ వల్ల బ్యాంకుల మిగులు ఆదాయం పెరిగింది.యుపి ఐ విస్తరణతో డిజిటల్ లావాదేవీలు విపరీతంగా పెరిగాయి, ఇది ఆర్థిక వ్యవస్థలో పారదర్శకతను తెచ్చింది. భారతీయ స్టాక్ మార్కెట్ కూడా గత దశాబ్దంలో ప్రపంచ స్థాయిలో అత్యంత వేగంగా ఎదిగిన మార్కెట్లలో ఒకటిగా మారింది. నిఫ్టీ ,సెన్సెక్స్ పెరుగుదల ఉండటంబీ ఈ సూచీలు అనేక రెట్లు పెరిగి, పెట్టుబడిదారులకు విశేషమైన లాభాలు అందించాయి. విదేశీ మదుపుల పెరుగుదల అంటే విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ను విశ్వసించి పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టారు.ఐపిఓ సంస్కృతి వల్ల జెరోదా,పేటిఎం, జోమాటో,నైకా వంటి కంపెనీలు స్టాక్ మార్కెట్లో ప్రవేశించి పెట్టుబడి దారులకు కొత్త అవకాశాలు అందించాయి. 2014లో ప్రారంభించిన మేకిన్ ఇండియా కార్యక్రమం ద్వారా దేశీయ, విదేశీ పరిశ్రమల పెట్టుబడులు భారీగా పెరిగాయి. రోడ్లు, మౌలిక వసతుల కోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించడంతో పెట్టుబడిదారులు మరింత ఆకర్షితులయ్యారు.ఉత్పాదరంగంలో వృద్ధి కూడా ఈ పదేళ్ళలో గణనీయంగా పెరిగింది. యాపిల్,సాంసంగ్ ,టెస్లా వంటి దిగ్గజాలు భారతదేశంలో తమ ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేశాయి.దీనితో అతి పెద్ద ఉత్పాదక కేంద్రంగా భారతదేశం ఎదిగింది. ఇక విద్యారంగ విషయానికి వస్తే, ఐఐటిలు,ఐఐఎంలు,ఇతర ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల ద్వారా లక్షలాది మంది నైపుణ్యవంతులైన విద్యావేత్తలు భారతదేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకువెళ్ళడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఐటి కంపెనిలు అయిన టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో,హెచ్ సి ఎల్ వంటి కంపెనీలు ప్రపంచస్థాయిలో ప్రాముఖ్యత సాధించాయి. స్టార్టప్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా వందకు పైగా కొత్త కంపెనీలు ఆరంభమయ్యాయి. స్థిరమైన రాజకీయ వ్యవస్థ కూడా ఈ ఎదుగుదలకు ఒక కారణమే. పాలకులు స్థిరమైన విధానాలను అమలు చేయడం ద్వారా పెట్టుబడిదారులకు నమ్మకాన్ని కల్పించారు. జి ఎస్ టి , కార్పొరేట్ పన్ను తగ్గింపు, లైసెన్సింగ్ విధానాలలో సరళీకరణ వంటి చర్యలు వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరిచాయి.విదేశాంగ విధానాల విషయానికి వస్తే, భారత్ ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుని, ఆర్థిక వ్యవస్థకు బలాన్నిచ్చింది. ఇక స్టార్టప్ ల విషయానికి వస్తే ,పెట్టుబడ దారులు, అలాగే ప్రభుత్వం నూతన వ్యాపారాలను ప్రోత్సహించడానికి నిధులు సమకూర్చాయి. ఈ కామర్స్ విస్తరణ అంటే ఫ్లిప్ కార్ట్ ,అమెజాన్ ,మీషో వంటి కంపెనీలు భారత మార్కెట్ను విపరీతంగా విస్తరించాయి.ఇక టెక్నాలజీ విషయానికి వస్తే, ఏఐ,ఎం ఎల్ , బ్లాక్ చెయిన్ ,క్లౌడ్ కంప్యూటింగ్ వంటి నూతన టెక్నాలజీలను ఉపయోగించి భారతీయ కంపెనీలు ప్రపంచ వాణిజ్యంలో పోటీ పడుతున్నాయి. 2027 నాటికి, భారత్ జపాన్ మరియు జర్మనీని అధిగమించి, ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని జెఫరీస్ గ్రూప్ నివేదిక పేర్కొంది. భారతదేశం గత దశాబ్దంలో సగటున 7% వార్షిక వృద్ధి రేటును నమోదు చేసింది, ఇది ఇతర ప్రధాన ఆర్థిక వ్యవస్థల కంటే ఎక్కువ. ఇది జర్మనీలోని 1-2% వృద్ధితో పోలిస్తే ఎక్కువ. భారతదేశంలో 1.4 బిలియన్కు పైగా జనాభా ఉంది, ఇది దేశీయ వినియోగాన్ని పెంచి, ఆర్థిక వృద్ధికి తోడ్పడుతోంది. ఐటీ, బీపీఓ వంటి సేవల రంగాల్లో భారతదేశం ప్రపంచంలో ప్రముఖ స్థానంలో ఉంది, ఇది విదేశీ మారకానికి దోహదం చేస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాల ద్వారా ఉత్పత్తి రంగంలో పెట్టుబడులు పెరిగి, ఉత్పత్తి పెరుగుతోంది. ప్రవాస భారతీయులు పంపించే విదేశీ మారక నిల్వలు దేశ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తాయి.ప్రపంచంలోని దేశాలన్నీ ఒకవైపు యుద్ధాన్ని తలపించే వాతావరణంలో ఇమడటానికి ప్రయత్నాలు చేస్తూ ఉంటే, భారత్ మాత్రం దౌత్య నీతిని పాటిస్తూనే ఆర్థికంగా బలపడుతూ ముందుకు సాగుతుంది. ప్రపంచంలో అగ్రగామిగా నిలవడానికి కావాల్సిన ఆర్థిక బలాన్ని,స్థిరత్వాన్ని త్వరలోనే భారత్ సొంతం చేసుకున్న ఆశ్చర్యం లేదు.




# పి4 తో అభివృద్ధి బాటలో ఆంధ్రప్రదేశ్...

■ పేదరిక నిర్మూలనలో కొత్త ఒరవడి సృష్టించే ప్రయత్నం ■ ఇప్పటికే రూ. 10 లక్షల కోట్లకు చేరుకున్న అప్పుల భారం ■ అయినా అట్టడుగు వర్గాల సంక్షేమానికి, ఆర్థిక స్థిరతకు అండ ■ పరిశ్రమల అభివృద్ధికి పెట్టుబడులను ప్రోత్సహించడం లక్ష్యం ■ సామాజిక భద్రతా పెన్షన్లు పెంపుతో ఆర్థిక భరోసా

అప్పన్న గొనప
9440733620

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజాభాగస్వామ్యంతో పేదరిక నిర్మూలనలో కొత్త ఒరవడి సృష్టించేందుకు %ూ%4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా, రాష్ట్రంలోని పేద ప్రజలకు మేలు కలిగించేలా రూపొందించిన ఈ పథకం సమాజంలోని అట్టడుగు వర్గాల సంక్షేమానికి, ఆర్థిక స్థిరతకు అండగా నిలవనుంది.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పరిశీలిస్తే, బడ్జెట్ లోటు పెరుగుతున్నప్పటికీ, ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రానికి రూ. 2.79 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించబడింది. కానీ, అప్పుల భారం రూ. 10 లక్షల కోట్లకు చేరుకోవడంతో ఆర్థికంగా చాలానే ఒత్తిళ్లు ఎదురవుతున్నాయి.పెట్టుబడులు ఆకర్షించేందుకు అనుకూల వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోంది. పరిశ్రమలు, ఐటీ, వ్యవసాయం, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటోంది.

%ూ%4 కార్యక్రమం ద్వారా, సంపన్నులు మరియు కార్పొరేట్ సంస్థలు స్వచ్ఛందంగా పేద కుటుంబాలను ఆదుకునేలా చేయడం ద్వారా ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గనుంది.ఈ కార్యక్రమం ద్వారా 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంగా ఉంది.ఇది రాష్ట్రంలో నిరుద్యోగితను తగ్గించడంలో సహాయపడటమే కాకుండా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను ప్రధాన స్రవంతిలోకి తెచ్చే అవకాశం కల్పిస్తుంది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అభివృద్ధికి కొత్త దిశను చూపించేందుకు 'సూపర్ సిక్స్' పేరిట ఆరు ప్రధాన పథకాలను ప్రవేశపెట్టింది. ఈ పథకాల ద్వారా పేదరిక నిర్మూలన, ఉపాధి అవకాశాల కల్పన, విద్యా రంగ అభివృద్ధి, సాంకేతికత ప్రోత్సాహం, వ్యవసాయ సమృద్ధి మరియు పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ పథకాలు అమలవ్వడం ద్వారా రాష్ట్రం ఆర్థికంగా మరింత బలపడనుంది.

ఈ క్రమంలో, అన్నా కంటీన్లు మరియు సామాజిక భద్రతా పెన్షన్లు రాష్ట్రంలోని పేద ప్రజలకు భరోసాగా నిలుస్తున్నాయి. అన్నా కంటీన్లు ద్వారా రోజూ వేలాది మంది నిరుపేదలు కేవలం రూ. 5కే ఆకలి తీరుస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఈ పథకాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తోంది.అదేవిధంగా, సామాజిక భద్రతా పెన్షన్లు ద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఆర్థిక భరోసా అందించడంతో పాటు వారి జీవితాలను గౌరవప్రదంగా మార్చే ప్రయత్నం జరుగుతోంది.ఈ సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రంలోని సామాజిక సమతుల్యతను పెంచటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. అదనంగా, %దీూా% కుటుంబాలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించేందుకు దీపం-2 పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నారు.ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలకు ఊరట కలుగుతోంది.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం లో ప్రధాన భాగస్వామిగా ఉన్నందున, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి మరిన్ని నిధులు, ప్రాజెక్టులు రాబట్టే అవకాశముంది. ఇప్పటికే పోలవరం, అమరావతి అభివృద్ధి, కేంద్రంగా కొన్ని పరిశ్రమల ఏర్పాటు వంటి కీలక విషయాల్లో కేంద్రం సహాయాన్ని అందిస్తోంది. రానున్న రోజుల్లో మౌలిక సదు-పాయాల కల్పనలో మరిన్ని మద్దతులు అందే అవకాశం ఉంది.

కుటుంబ రాజకీయాల నుంచి బయటపడిన ఆంధ్రప్రదేశ్, పారదర్శక పాలన, వేగవంతమైన అనుమతుల ప్రక్రియ, బిజినెస్ ఫ్రెండ్లీ పాలసీలతో మళ్లీ పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది. ఇప్పటికే పలువురు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రత్యేకంగా, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ తయారీ, ఫార్మా, టూరిజం రంగాల్లో పెట్టుబడులకు విశేష అవకాశాలు ఉన్నాయి.

రాష్ట్రంలో పెట్టుబడుల పెరుగుదలతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తోంది. పేదరిక నిర్మూలన కేవలం ఆర్థిక అభివృద్ధితోనే సాధ్యం కాదు, నైపుణ్య అభివృద్ధి, మెరుగైన విద్యా అవకాశాలు, మహిళా సాధికారత కూడా దీనిలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ దిశగా ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను ప్రారంభిస్తోంది.

%ూ%4 కార్యక్రమం ద్వారా, ప్రజల భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలనలో కొత్త ఒరవడి సృష్టించనున్నారు. ఈ పథకం విజయవంతంగా అమలు చేయగలిగితే, 2030 నాటికి ఆంధ్రప్రదేశ్ పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించగల సామర్థ్యం కలిగిన రాష్ట్రంగా మారనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఈ వినూత్న ఆలోచనకు, ప్రభుత్వ నిబద్ధతకు అభినందనలు!.. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని, రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు %ూ%4 కార్యక్రమాన్ని ప్రారంభించడం శుభపరిణామం.

# కోలివింగా ? కేర్ లెస్ లివింగా?

■ నగర ప్రాంతాల్లో పెరుగుతున్న సంస్కృతి ■ కోలివింగ్ లేదా లివ్-ఇన్ రిలేషన్షిప్ అక్రమం కాదన్న కోర్టు ■ రిలేషన్షిప్లో ఉన్న మహిళలకు రక్షణ కల్పించాలని ఆదేశాలు ■ వివాహేతర సంబంధాలను నేరంగా పరిగణించే ఐపిసి 497ను కొట్టిన ధర్మాసనం ■ విలాసవంతమైన జీవితాల కోసం ఇది ప్రమాదకర మార్గం




తేజస్వి
హైదరాబాద్

ఇటీవల భారతదేశంలో కోలివింగ్ కల్చర్ గణనీయంగా పెరుగుతోంది. ముఖ్యంగా యువత, ఐటీ ఉద్యోగులు, స్టార్టప్ ఎంట్రప్రెన్యూర్స్, కాలేజీ విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ సంస్కృతిని స్వీకరిస్తున్నారు. కోలివింగ్ అంటే , ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది(ఆడ,మగ ఎవరైనా సరే ), వారికీ వ్యక్తిగత సంబంధాలు లేకపోయినా, ఒకే ఇంట్లో నివసించడానికి ఇష్టపడడం. ఇది ముఖ్యంగా నగర ప్రాంతాల్లో పెరుగుతోంది.ఈ సంస్కృతి పెరగడానికి ముఖ్య కారణాలను గమనిస్తేబీ రెంట్లు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితిలో, కోలివింగ్ ద్వారా అద్దె, విద్యుత్, ఇంటర్నెట్, ఇంటి పనులు మొదలైన ఖర్చులను పంచుకునే వీలు కలుగుతుంది. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు లేదా స్టార్టప్ వ్యవస్థాపకులు తమ పని ప్రదేశాలకు దగ్గరగా ఉండేందుకు కోలివింగ్ ఎంచుకుంటున్నారు. ఒంటరిగా ఉండటానికి బదులుగా, ఇతరులతో కలిసి నివసించడం మానసిక ఆనందాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. పాశ్చాత్య సంస్కృతి ప్రభావంతో, కోలివింగ్ ఒక సాధారణ జీవనశైలిగా మారుతోంది. పాత తరాల కంటే నూతన తరం జీవితాన్ని స్వేచ్ఛగా అనుభవించాలని కోరుకోవడం కూడా ఒక కారణమే.

దీనికి కొంత న్యాయస్థానాల తీర్పులు కూడా అనుకూలంగా ఉ ందటం ఒక అనుకూల అంశంగా మారింది. కోలివింగ్ లేదా లివ్-ఇన్ రిలేషన్షిప్ అక్రమం కాదని ఎస్ .ఖుష్బు వర్సెస్ కన్నెమ్మెయిల్ %ం% ఏ ఎన్ ఆర్ (2010)కేసులో కోర్టు తెలిపింది.ఇక ఇంద్ర శర్మ వర్సెస్ వి.కె.వి.శర్మ (2013) కేసులో కోలివింగ్ రిలేషన్షిప్లో ఉన్న మహిళలకు రక్షణ కల్పించాలి అని కోర్టు స్పష్టం చేసింది. తుల్సా వర్సెస్ దుర్గాతియా (2008) కేసులో కోలివింగ్ రిలేషన్షిప్లో ఉంటే దానిని కూడా వివాహ సంబంధంగా పరిగణించవచ్చని పేర్కొంది.ఇకపోతే భారతదేశంలోని అత్యున్నత న్యాయస్థానం స్త్రీ స్వేచ్ఛ విషయంపై వెలువరించిన తీర్పులను గమనిస్తేబీ జోసెఫ్ షైన్ వర్సెస్ యునియన్ ఆఫ్ ఇండియా (2018) కేసులో వివాహేతర సంబంధాలను నేరంగా పరిగణించే ఐపిసి 497ను కొట్టివేసింది. అది మానవ హక్కులు, స్వేచ్ఛలకు వ్యతిరేకంగా ఉ ందని కోర్టు తీర్పు చెప్పింది.నవతేజ్ సింగ్ జోహార్ వర్సెస్ యునియన్ ఆఫ్ ఇండియా (2018) కేసులో వ్యక్తిగత జీవితాన్ని ఎవరు ఎలా గడపాలి అనేది స్త్రీల హక్కుగా పేర్కొంది.సుచితా శ్రీవాత్సవ వర్సెస్ చండీగర్ అడ్మినిస్ట్రేషన్ (2009) కేసు విషయంలో మహిళలు తమ శరీరంపై పూర్తి హక్కు కలిగి ఉంటారని స్పష్టం చేసింది.ఈ తీర్పులు ఈ కొలివింగ్ కల్చర్ కి కొంతమేరకు అనుకూలత ఉండేలా, ఇప్పటికి పెరుగుతూ ఉండేలా పరోక్ష మద్దతుగా ఉన్నాయని చెప్పడం అతిశయోక్తి కాదు.

ఒక్కో దేశానికి ఒక్కో సంస్కృతి ఉంటుంది. ముఖ్యంగా స్త్రీలు అయినా,పురుషులు అయినా ఇష్టంతో తమ లైంగిక జీవితానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడంలో తప్పు లేదు. కానీ లైంగిక జీవితాన్ని ఒక ఆయుధంగా చేసుకుని, ఆర్థిక ఇబ్బందులు అధిగమించడానికి, లేదా విలాసవంతమైన జీవితాలు గడపటానికి, ఈ సంబంధాలలోకి అడుగుపెట్టడం మాత్రం ప్రమాదకరం.లివింగ్ టుగెదర్ కల్చర్ కి ఈ కో లివింగ్ కల్చర్ కి చాలా తేడా ఉంది. లివిం గ్ టుగెదర్ లో ఉండే వ్యక్తిగత అనురక్తి కూడా ఈ కో లివింగ్ లో ఉండదు.ఇది కేవలం అవసరాల రీత్యా ఏర్పడే బంధం మాత్రమే. దీనికి అంతకుమించిన ప్రాధాన్యత లేదు.

భారతదేశంలో కుటుంబ బంధాలు చాలా ముఖ్యమైనవి. కానీ, కోలివింగ్ కల్చర్ వ్యక్తిగత స్వేచ్ఛకు ప్రాధాన్యతనిస్తూ, కుటుంబ విలువలను బలహీనపరచే అవకాశం ఉంది. కోలివింగ్ వల్ల పెళ్లి వ్యవస్థ పట్ల యువత ఆసక్తి కోల్పోయే అవకాశం ఉంది. కోలివింగ్ మహిళల భద్రత, వ్యక్తిగత గౌరవం, నైతికత, మానసిక ఆరోగ్యంపై కొన్ని తీవ్రమైన ప్రతికూల ప్రభావాలను చూపిస్తోంది. చాలామంది మహిళలు తక్కువ అద్దెకు లభించే కోలివింగ్ ప్లేస్లను ఎంచుకోవడం వల్ల అనధికారిక రూమ్స్ లేదా అపరిచిత వ్యక్తులతో నివసించే పరిస్థితి ఏర్పడుతుంది. కోలివింగ్ స్పేస్లలో అనేక మంది పురుషులతో కలిసి నివసించాల్సి రావడం వల్ల అహితకరమైన, అసౌకర్యకరమైన పరిస్థితులు ఏర్పడే అవకాశముంది. ఒకే ఇంట్లో వేరే లింగానికి చెందిన వ్యక్తులతో ఉండటం వల్ల లైంగిక వేధింపులు, అసభ్య ప్రవర్తన, అనవసరమైన ఒత్తిళ్లు పెరిగే ప్రమాదం ఉంది.

కోలివింగ్ స్పేస్లలో గదులు, బాత్రూం , ఇతర ప్రైవేట్ ప్రాంతాలను పంచుకోవడం వల్ల వ్యక్తిగత గోప్యత కోల్పోయే ప్రమాదం ఉంటుంది. కొన్ని కోలివింగ్ ప్లేస్లలో సీసీటీవీ కెమెరాలు లేకపోవడం వల్ల మహిళలకు రక్షణ తగ్గుతుంది. ఒకే ఇంట్లో ఎక్కువ మంది వ్యక్తులు ఉండడం వల్ల పర్సనల్ డేటా లీక్ అయ్యే ప్రమాదం ఉంది. కోలివింగ్ ప్లేస్లలో పురుష సహ నివాసితులు మహిళలను హింసించడానికి, వేధించడానికి అవకాశాలు పెరుగుతాయి. మహిళలు కోలివింగ్ ద్వారా ఉద్యోగస్థలంలో ఉన్న మగ ఉద్యోగులతోనే కలిసి నివసిస్తే, వ్యక్తిగత జీవితం %-% ఉద్యోగం గందరగోళం కావచ్చు. కొంతమంది మహిళలు కోలివింగ్ హౌసింగ్ను ఎంచుకోవడం వల్ల కుటుంబ సభ్యులతో దూరంగా మారే అవకాశం ఉంది.

కుటుంబ బంధాల కేంద్రంగా ఏర్పడిన భారతీయ వివాహ వ్యవస్థలో కో లివింగ్ ఒక రకంగా కేర్ లెస్ లివింగ్ గానే పరిగణించవచ్చు. సమాజ జీవితంలో వ్యక్తుల మద్దతు,ఆమోదకర వాతావరణం లేని పరిస్థితుల్లో దీర్ఘకాలంలో ప్రశాంత జీవితాన్ని ముఖ్యంగా స్త్రీలు గడిపే అవకాశాలు తక్కువ. స్త్రీల మీద అత్యాచారాలు,దాడులు ఎక్కువగా జరుగుతున్న ఉదంతాలు బయట పడుతున్న నేపథ్యంలో ఈ కోలివింగ్ అలాంటి దుర్ఘటనలకు ఒక పరోక్ష ఊతం కూడా కావొచ్చు!

# ఎన్నో విశిష్టతలు, ప్రత్యేకతలఉగాది

తెలుగు వారి విశిష్టమైన పండుగలలో ఒకటిగా ప్రసిద్ధి గాంచిన ఈ ఉగాది అనే పదం యుగాది అనే పదం నుంచి ఆవిర్భవించింది. ముఖ్యంగా సాధారణంగా తెలుగువారంతా సంవత్సరంలో మొదటి రోజు చైత్ర సుద్ద పాడ్యమి రోజున ఈ పండుగను జరుపుకుంటూ వుంటారు.ఒక విధంగా చెప్పాలంటే తెలుగు వారి ఈ ఉగాది అనేది మన తెలుగు వారందరికీ ఒక నూతన,సరికొత్త, కొంగొత్త ఉత్సహాలకు నాంది వంటిది. అంతేకాదు తెలుగు వారి ప్రత్యేక పండుగ అయిన ఈ రోజు ఇల్లు వాకిలి శుభ్రపరచడం, తలంటూ స్నానాలు చేయడం,కొత్త బట్టలు ధరించడం జరుగుతుంటుంది. అలాగే ఈ రోజు కొత్త పనులు ఏవైనా వుంటే వాటిని ప్రారంభించడానికి ఈ రోజే శుభకరమైనదిగా మన తెలుగు వారు భావించి వారి వారి నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తూ వుంటారు. అంతేగాకుండా ఈ ఉగాది పుట్టుక, పూర్వోత్తరాల విషయానికి వస్తే చైత్ర శుద్ద పాడ్యమి అయిన ఈ రోజున బ్రహ్మదేవుడు ఏకంగా ఈ విశ్వాన్నే సృష్టించాడు అని పురాణాలు గోంతెత్తి ఘోషిస్తున్నాయి. అయితే ఇంకో కథనం ప్రకారం సోమకారుడు బ్రహ్మ దగ్గర నుండి వేదాలు దొంగిలించాడని, అప్పుడు విష్ణుమూర్తి మస్సవతారంలో వెళ్లి సోమకారుణ్ణి వదించి వేదాలను తీసుకోని వచ్చి,బ్రహ్మ దేవుడికి అప్పగించారాని, అందుకే ఈ రోజున అందుకు గుర్తుగా తెలుగువారు ఈ ఉగాదిని అంగ,రంగ వైభవంగా జరుపుకుంటున్నారని మన పురాణాలూ చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఇంకా చెప్పుకుంటూ పోతే ఈ ఉగాది పండుగ అనేది మూడు ప్రత్యేక విశిష్టతలను కలిగి వుంది. అదేమంటే ఉగాది పచ్చడి,పంచాంగ శ్రవణం,కవి సమ్మేళనం,ఈ మూడింటితో ఈ ఉగాది పండుగ అనేది ఒక గొప్ప అవినాభావ సంబంధాన్ని పెనవేసుకొని వున్నది. ముఖ్యంగా వసంత ఋతువు ఆగమనం ప్రారంభమైన ఈ రోజున మొదటిది ఉగాది పచ్చడిని షడ్రుచులతో అంటే తీపి,పులుపు,ఉప్పు, కారం,చేదు,వగరు అనే రుచులు గల బెల్లం, చింతపండు,ఉప్పు, కారం,వేపపువ్వు, మామిడి కాయలు తగిన మోతాదులో కలిపిన పచ్చడిని మన రుచికి తగినట్లుగా కలిపి తయారుచేసి మరీ ఇంటిల్లిపాదికి, తమ బంధుజనానికి పెట్టి తమ ఆనందాన్ని వ్యక్తం చేసుకుంటూ వుంటారు మన తెలుగు వారు.ఇక రెండవది పంచాంగ శ్రవణం అంటే తిథి, వారం,నక్షత్రం,యోగం, కారణం అనే ఐదు అంశాల గురించి ప్రస్తావించి,వాటిని బేరిజు వేసుకొని మరీ తదనుగుణంగా ఈ సంవత్సరంలో మన స్థితిగతులు ఎలా వుంటాయో ముందే తెలుసుకొని తద్వారా మనం ఈ సంవత్సరంలో తీసుకునే నిర్ణయాలను,అతి జాగ్రత్తగా అలోచించి మరీ తీసుకోవడానికి ఈ పంచాంగ శ్రావణం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇక చివరిదైనా మూడవది కవి సమ్మేళనం అంటే ఈ ప్రత్యేక దినం అయిన ఉగాది రోజున సాయింకాలం కవులంతా ఒక చోట చేరి కవి సమ్మేళనం నిర్వహించడం అనేది అనాదిగా తెలుగు సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం ఓకానొక అనవాయితీగా వస్తున్నది.ఇందులో కవితలు,పద్యాలు సైతం పాడుకోవడం జరుగుతుంది.

ఏదిఏమైన ఎన్నో విశిష్టతలు, ప్రత్యేకతలు,మరెన్నో చారిత్రాత్మిక అంశాలతో మిళితమై,కలగలసిన ఈ ఉగాది అనేది ఆంధ్ర,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగువారి అందరి ఇళ్లలో సరికొత్త వెలుగులు ప్రసరింప చేయడంతో పాటు, కుటుంబ సభ్యులంతా ఎంతో అన్యోన్యంగా పిల్ల,పాపాలతో,ఇంటి పెద్దలతో కలిసి ఎల్లవేళలా సుఖ సంతోషాలతో జీవించాలని ఈ ఉగాది పండుగ తెలియజేస్తుంది.ఏమైన ఈ ఉగాది పండుగ అనేది మన తెలుగు వారందరూ అంటే మన హిందూ సోదర, సోదరిమణులంతా ' ఐకమత్యమే మహాబలం ' అనే నానుడికి కట్టుబడి తమ విలువైన, అమూల్యమైన జీవనం సాగించాలనే గొప్ప సందేశాన్ని ఈ ఉగాది పండుగ ఇస్తుంది అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు.ఈ ప్రత్యేక సందర్భంగా మన యావత్ తెలుగు ప్రజానీకం అందరికి తెలుగు సంవత్సరాది మొదటి పండుగ అయిన ఉగాది శుభాకాంక్షలను ప్రతి ఒక్క హిందూ సోదర, సోదరిమణులు ఒకరికొకరు తెలియజేసుకుంటూ అత్యంత ఆనందంగా, ఉల్లాసంగా ఈ ఉగాదిని సెలబ్రేట్ చేసుకోవాల్సిన గురుతర బాధ్యత మన తెలుగు వారందరిపై ఎంతైనా వుంది!

- బుగ్గన మధుసూదనరెడ్డి,
9000369660

# సునీతా,నువ్వు నిజమైన విజేత

ఎంతో సుదీర్ఘ నిరీక్షణ తర్వాత సునీత విలియమ్స్,విల్ మోర్ లు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుండి సురక్షితంగా భూమి పై కాలుమోపడం ఆనంద దాయకం. బోయింగ్ క్రూ కాప్సూల్ పనితీరు అంచనా వేయడంలో భాగంగా ఎనిమిది రోజుల అంతరిక్ష యాత్రకు బయలుదేరిన వాళ్లిరువురూ, సాంకేతిక సమస్యల కారణంగా తొమ్మిది నెలలు అంతరిక్ష కేంద్రం లోనే ఉండాల్సి వచ్చింది.వారిని క్రిందకు తీసుకు రావడానికి నాసా శాస్త్రవేత్తలు చేసిన ప్రయత్నాలు వాయిదాలు పడుతూ, ఇప్పటికి విజయవంతం కావడం,సుఖాంతం కావడం అందరిలో సంతోషం నింపింది.ముఖ్యంగా భారతీయ మూలాలున్న సునీతను స్వంత అమ్మాయి గా భావిస్తూ ఆమె సురక్షితంగా వెనక్కు రావాలని భారత దేశం ఎక్కువగా ఎదురు చూసింది. భార రహిత స్థితిలో ఎక్కువ కాలం గడిపిన ,స్పేస్ వాక్ చేసిన మహిళగా ఆమె చరిత్రలో స్థానం పదిల పరుచుకుంది.అదొక్కటే కాదు.దృఢత్వం అంటే ఏమిటో,మానవ



వికాసానికి అర్థమేమిటో తెలియాలంటే ఆమె వైపు చూడాల్సిందే.మనం రోడ్డు మీద వెళ్తూ ఒక పది నిమిషాలు ఎక్కువగా ట్రాఫిక్ జామ్ అయితే విసుగు చూపిస్తాం.రావాల్సిన ట్రెయిన్ గంట లేటయితే పిచ్చెక్కు తాం.వస్తానన్న మనిషి ఆ రోజుకి రాలేక పోతే ఆందోళన పడతాం.చిన్న అవరోధానికే కృంగిపోతాం.అలాంటిది ఎనిమిది రోజుల్లో వెనక్కి రావాల్సిన జర్నీ తొమ్మిది నెలలుగా సాగితే? ఆ స్ట్రెస్ భరించగలమా? ఊహకే అందదు. అదీ భార రహిత స్థితిలో.కఠిన మైన పరిస్థితుల్లో.చిన్న రూమ్ లో.విపరీతమైన క్రమ శిక్షణ అవసరమైన స్థితిలో. శరీరాన్నీ, మనసుని, బుద్ధి ని కండిషన్ లో ఉంచుకోడానికి ఎంత ప్రయత్నం అవసరం! ఆమె అలా ఉండగలిగారు.ఉన్న సమయమంతా పరిశోధనలకు ఉపయోగించారు.టైమ్ మేనేజ్మెంట్,స్పేస్ మేనేజ్మెంట్, వ్యక్తిత్వ వికాసం తరహా ఆలోచనలకు రూపం కల్పిస్తే ఆమె సజీవ ఉదాహరణ అవుతారు. ఆమె నిజమైన విజేత.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ,
9440836931.

## మయన్మార్‌లో ఆగని విలయం..

● కలవరపెడుతున్న ఆఫ్టర్ షాక్స్!
● శనివారం కూడా మరిన్నిసార్లు భూ ప్రకంపనలు
● ఆందోళనలో ప్రజలు

మయన్మార్ : భూవిలయంతో వణికిపోయిన మయన్మార్ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి. శుక్రవారం అత్యంత తీవ్రతతో పలుసార్లు కంపించగా.. శనివారం కూడా ప్రకంపనలు వస్తున్నాయి. ఉదయం 11.53 సమయంలో 4.3తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి, తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు భారత్లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. భూకంప బాధిత దేశాన్ని ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం తమవంతు సాయాన్ని పంపిస్తున్న సమయంలో తాజా ప్రకంపనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి.

భారత్ ఆపరేషన్ బ్రహ్మ.. : ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్, థాయ్లాండ్లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే భారత్.. ఆపరేషన్ బ్రహ్మ కింద మయన్మార్కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని కూడా పంపించింది. అటు అమెరికా, ఇండోనేషియా, చైనాలు కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి.

భారీగా మృతులు..? : భూకంపం కారణంగా మయన్మార్లో ఇప్పటికే వెయ్యి మందికి పైగా చనిపోయినట్లు ధ్రువీకరించిన అధికారులు.. మరో 2వేల మందికి పైగా ప్రజలు తీవ్రంగా గాయపడినట్లు వెల్లడించారు. ఈ విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10వేలు దాటే అవకాశం ఉందని అమెరికా ఏజెన్సీ అంచనా వేసింది. థాయ్లాండ్ రాజధాని బ్యాంకాక్లో తొమ్మిది మంది చనిపోగా.. ఆస్తి నష్టం భారీగా సంభవించినట్లు తెలుస్తోంది.



# ఛత్తీస్‌ఘఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్



సుక్మా: దండకారణ్యంలో శనివారం ఉదయం భారీ ఎన్కౌంటర్ జరిగింది. ఛత్తీస్గఢ్లోని సుక్మా జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. స్థానిక గోగుండా కొండపై మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న సమాచారంతో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఈక్రమంలో మావోయిస్టులు కాల్పులకు దిగారు. ఎదురుకాల్పులు జరిపిన పోలీసులు 16 మందిని హతమార్చారు. ఇద్దరు భద్రతా సిబ్బందికి గాయాలయ్యాయి. కెర్లపాల్ పోలీస్స్టేషన్ పరిధిలో కాల్పులు చోటుచేసుకున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్గార్డ్ , సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ బలగాలు ఈ ఆపరేషన్లో పాల్గొన్నట్లు తెలిపారు. గాయపడిన సిబ్బంది డీఆర్జీ విభాగానికి చెందిన వారిగా పేర్కొన్నారు.

● సుక్మా జిల్లాలో ఘటన ● 16 మంది మావోయిస్టుల మృతి
● మృదేహాలు తరలింపు ● పక్కా సమాచారంతో పోలీసులు కూంబింగ్ ● భారీగా ఆయుధ సామాగ్రి స్వాధీనం

భారీగా ఆయుధాలు స్వాధీనం

సంఘటనా స్థలం నుంచి 16 మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ మీడియాకు తెలిపారు. పెద్ద సంఖ్యలో ఏకే-47 రైఫిల్స్తోపాటు, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ (ఎస్ఎల్ఆర్), ఇన్సాస్, రాకెట్ లాంచర్, బరెల్ గ్రనేడ్ లాంచర్ (బీజీఎల్)లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఇంకా ఆపరేషన్ కొనసాగుతోందని మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని ఆయన పేర్కొన్నారు.

మావోయిస్టుల దుశ్చర్య.. ఐఈడీ పేలి ఇద్దరు చిన్నారుల మృతి

ఛత్తీస్గఢ్లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడ్డారు. వారు అమర్చిన ఐఈడీ పేలిన ఘటనలో ఇద్దరు చిన్నారులు మృతి చెందగా.. మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఈమేరకు బీజాపూర్ పోలీసులు వెల్లడించారు. అటవీ ప్రాంతంలోకి వెళ్లే మార్గంలో మావోయిస్టులు గతంలో ఐఈడీ అమర్చారు. అడవిలో పండ్లు ఏరుకునేందుకు తన పిల్లలతో కలిసి వెళ్లిన మహిళ తిరిగి ఇంటికి వస్తుండగా.. అనుకోకుండా దానిపై కాలు వేయడంతో ఒక్కసారిగా అది పేలిపోయింది. ఈ ఘటనలో ఆమెకు తీవ్ర గాయాలు కాగా.. ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు ఆమెను దగ్గర్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

# మోడీపై ట్రంప్ ప్రశంసలు

తెలివైన వ్యక్తి అంటూ కితాబు



భారత ప్రధాని మోడీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు కురిపించారు. ఇటీవల ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించారు. ఈ సందర్భంగా వాణిజ్య సుంకాలపై చర్చలు జరిగాయి. అయితే శుక్రవారం ఇదే అంశంపై ట్రంప్ను విలేకర్లు ప్రశ్నించగా. అమెరికా-భారత్ మధ్య వాణిజ్య చర్చలు చాలా బాగా జరుగుతున్నాయని తెలిపారు. ఇక ఈ సందర్భంగా ప్రధాని మోడీని ట్రంప్ ప్రశంసించారు. మోడీ తెలివైన వ్యక్తి అంటూ కితాబు ఇచ్చారు. మోడీ మంచి స్నేహితుడని పేర్కొన్నారు.

ప్రధాని మోడీ ఇటీవలే అమెరికాకు వచ్చారు. మేము ఎల్లప్పుడూ చాలా మంచి స్నేహితులం. భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధించే దేశాలలో ఒకటి. ఇది క్రూరమైనది. ఆయన (మోడీ) చాలా తెలివైన వ్యక్తి. నాకు చాలా మంచి స్నేహితుడు. మేము చాలా మంచి చర్చలు జరిపాము. తమతో భారతదేశం చాలా బాగా పని చేస్తుందని నేను భావిస్తున్నాను. అయితే ఏప్రిల్ 2న వారు మన దిగుమతులపై ఎంత సుంకాలు వసూలు చేస్తే .. నేను వారి నుంచి అంతే వసూలు చేస్తా అని ట్రంప్ పేర్కొన్నారు.

# ఏప్రిల్ 6న పంబన్ బ్రిడ్జి ప్రారంభం

● ఆరంభించి జాతికి అంకితం చేయనున్న మోడీ..! ● సోషల్ మీడియా లో వెల్లడించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీః కొత్త వంతెన ఎలక్ట్రోమెకానికల్ వ్యవస్థ ద్వారా నిర్వహించబడుతుంది. దీనివల్ల సముద్రంలో ఓడల రాకపోకలకు సులభతరం అవుతుంది. ఓడ వచ్చే సమయానికి వంతెనను పైకి లేవుతారు. వంతెనను ఎత్తడానికి 5 నిమిషాల సమయం పడుతుంది. ఒకే ఒక్క మనిషి దీన్ని ఎత్తగలడు. అంటే, వంతెనను ఎత్తడానికి ఎక్కువ మంది అవసరం ఉండదు. అయితే, గాలి వేగం సమస్య కూడా ఉంది. సముద్రంలో గాలి వేగం శ్రీ రామనవమి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రామేశ్వరంలో పర్యటించనున్నారు.. ఈ సందర్భంగా ఆయన కొత్త పంబన్ రైల్వే వంతెనను ప్రజలకు అంకితం చేస్తారు. తమిళనాడులోని రామేశ్వరం- తాంబరం మధ్య బ్రిటిష్ కాలంలో నిర్మించిన పంబన్ బ్రిడ్జి స్థానంలో కొత్త వంతెన సిద్ధమైంది. పాత వంతెన స్థానంలో కొత్త పంబన్ వంతెన వస్తుంది. పంబన్ బ్రిడ్జి పాతబడి పోవడంతో కేంద్రం కొత్త వంతెనను నిర్మించింది. పనులు పూర్తి కావడంతో అధికారులు శనివారం ట్రయల్ రన్ నిర్వహించారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా ఏప్రిల్ 6న ఈ వంతెనను ప్రారంభించనున్నారు. పాత పంబన్ వంతెనను బ్రిటిష్ వారు 1914 సంవత్సరంలో నిర్మించారు. తుప్పు పట్టడం వల్ల 2022 సంవత్సరంలో దీనిని మూసివేశారు. పాత పంబన్ వంతెన స్థానంలో కొత్త పంబన్ వంతెన నిర్మించబడింది. ఈ వంతెన 2.5 కిలోమీటర్ల కంటే ఎక్కువ పొడవు ఉంది. దీనిని రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ రూ. 535 కోట్ల వ్యయంతో నిర్మించింది. ఇందుకు సంబంధించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సోషల్ మీడియా ప్లాట్ఫామ్లో ఎకస్ ఇలా రాశారు, ఇది (పాంబన్ వంతెన) హై-స్పీడ్ రైళ్లు, ట్రాఫిక్ రద్దీని నిర్వహించడానికి నిర్మించబడింది. కొత్త పాంబన్ వంతెన ఉపయోగకరంగా ఉండటమే కాదు, ఇది పురోగతికి చిహ్నం. ఇది ఆధునిక ఇంజనీరింగ్తో



ప్రజలను, ప్రదేశాలను కలుపుతుంది.. అంటూ వ్యాఖ్యానించారు. రామేశ్వరం, ధనుష్కోడికి చేరుకోవడానికి గతంలో రైల్వే పంబన్ వంతెన ఏకైక మార్గం. ఈ వంతెనను 1914 లో నిర్మించారు. తరువాత 1988 సంవత్సరంలో దాని పక్కనే ఒక రోడ్డు వంతెన నిర్మించబడింది. 1988 వరకు మండపం, రామేశ్వరం ద్వీపం మధ్య రైలు మార్గం మాత్రమే ఏకైక రవాణాగా ఉండేది.

# ఆయుధాలు మార్పు తీసుకురాలేవు..

● సుక్మా ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా కీలక వ్యాఖ్యలు..
● ఆయుధాలు, హింస మార్పుని తేవని మావోలకు హితవు..



న్యూఢిల్లీ : ఛత్తీస్గఢ్ దండకారణ్యం వరస ఎన్కౌంటర్లతో నెత్తురోడుతోంది. వరసగా భద్రతా బలగాల దాడుల్లో మావోయిస్టులు మరణిస్తున్నారు. తాజాగా, శనివారం సుక్మా జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. యాంటీ మావోయిస్ట్ ఆపరేషన్లో ఇది భద్రతా బలగాల విజయమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసించారు. సంఘటన స్థలం నుంచి భారీ ఎత్తున ఆటోమెటిక్ ఆయుధాల నిల్వను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు.

ఇది మావోయిజానికి మరో నిర్ణయాత్మక దెబ్బ అని అభివర్ణించిన అమిత్ షా, మార్చి 31, 2026 నాటికి మావోయిజాన్ని నిర్మూలిస్తామనే ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వ నిబద్ధతను మరోసారి పునరుద్ఘాటించారు. నక్సలిజంపై మరో దాడి! సుక్మాలో జరిగిన ఆపరేషన్లో మా భద్రతా సంస్థలు 16 మంది నక్సలైట్లను మట్టుబెట్టి, భారీ మొత్తంలో ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించాలని మేము నిశ్చయించుకున్నాము అని ఎక్స్లో పోస్ట్ చేశారు. సాయుధ తిరుగబాటులో ఇప్పటికీ పాల్గొంటున్న వారికి అమిత్ షా కీలక విజ్ఞప్తి చేశారు. ఆయుధాలు , హింస మార్పును తీసుకురాలేవని హితవు పలికారు. శాంతి, అభివృద్ధి మాత్రమే చేయగలవని అన్నారు. సుక్మా జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన అతిపెద్ద ఎన్కౌంటర్లో ఇది ఒకటిగా చెప్పబడుతోంది. జిల్లా రిజర్వ్ గార్డ్స్, సీఆర్పీఎఫ్ సంయుక్త దళాలు ఈ ఆపరేషన్లో పాల్గొన్నాయి. మార్చి 22న అమిత్ షా పార్లమెంట్లో ప్రసంగిస్తూ.. మార్చి 31, 2026 నాటికి దేశంలో మావోయిజాన్ని అంతం చేస్తామని అన్నారు.

## ప్రజాస్వామ్య ప్రక్రియపై
# కేంద్రం చిన్నచూపు

● పార్లమెంటులో చర్చలను నివారించే ప్రయత్నాలు
● అందు తగ్గట్టు అనేక వ్యూహాలు
● కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా ఆరోపణలు

న్యూఢిల్లీ : పార్లమెంటులో సరైన చర్చలు జరగకుండా భాజపా అడ్డుకుంటోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకా గాంధీ వాద్రా విమర్శించారు. చర్చలను ఏలాగైనా నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ వ్యూహాలు పన్నుతోందన్నారు.

పార్లమెంటు బయట మీడియాతో మాట్లాడిన ప్రియాంక.. ప్రజాస్వామ్య ప్రక్రియను కేంద్రం చిన్నచూపు చూస్తోందని దుయ్యబట్టారు. గత కొన్ని పార్లమెంటు సమావేశాలను గమనిస్తున్నా.

ఏవిధంగానైనా చర్చలను అడ్డుకోవడమే వారి విధానంగా కనిపిస్తోంది. ఏదైనా అంశంపై విపక్షాలు నిరసనలు చేయబోయే సమయంలో వారిని రెచ్చగొట్టడం, విపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకోవడం కొనసాగుతోంది అని ప్రియాంకా గాంధీ వాద్రా పేర్కొన్నారు. ఎంపీల సాక్షిగా.. పార్లమెంటు కార్యకలాపాలను ప్రజాస్వామ్య ప్రక్రియలో కొనసాగించకుండా కేంద్రం అడ్డుకోవడం విచారకరమన్నారు.

# విదేశీ విద్యార్థులపై అమెరికా మరో బాంబు

● వందల మంది విద్యార్థుల వీసాలను రద్దు ● దేశాన్ని వీడాలని లేదంటే బలవంతంగా తరలిస్తామని ప్రకటన



వాషింగ్టన్: అమెరికాలో విదేశీ విద్యార్థులపై డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం మరో బాంబు వేసింది. వందల మంది విద్యార్థుల వీసాలను రద్దు చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ రాత్రికి రాత్రి వీసా రద్దు మెయిల్స్ పంపినట్లు కథనాలు వెలువడుతున్నాయి. వీసాలు రద్దయిన విద్యార్థులు తక్షణమే దేశాన్ని వీడాలని లేదంటే బలవంతంగా తరలిస్తామని ఆ మెయిల్స్లో హెచ్చరించింది. వీసాలు రద్దైన వాళ్లలో కొందరు భారతీయ విద్యార్థులు కూడా ఉన్నట్లు సమాచారం.

యూనివర్సిటీలలో జరిగిన వివిధ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు అక్కడి విదేశాంగ శాఖ మెయిల్స్ ద్వారా హెచ్చరికలు జారీ చేసింది. బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ వీసా నుంచి విదేశీ విద్యార్థులకు ఈమెయిల్స్ వెళ్తున్నాయి. స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఈమెయిల్స్ పంపింది. కేవలం ఆందోళనల్లో పాల్గొన్నవారికే కాకుండా అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన విద్యార్థులకు.. ఆఖరికి ఆ పోస్టులకు లైకులు కొట్టినవాళ్లకు కూడా ఈ హెచ్చరికలు పంపించింది. యునైటెడ్ స్టేట్స్ ఇమిగ్రేషన్, అమెరికా జాతీయచట్టంలోని సెక్షన్ 221(జీ) ప్రకారం.. మీ వీసా రద్దయింది. ఈ మేరకు స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్కు బాధ్యత వహించే అధికారులకు సమాచారం వెళ్లింది. మీ వీసా రద్దు అంశం గురించి సంబంధిత కళాశాల యాజమాన్యానికి వారు తెలియజేయవచ్చు

హెచ్చరిక సందేశాలు వచ్చినవారు.. తమ స్వదేశాలకు వెళ్లేందుకు సీబీపీ హోమ్ యాప్ ఉపయోగించుకోవచ్చని తెలిపింది. ఈ చర్యతో.. ఆన్లైన్లో యాక్టివ్గా ఉండటం వల్ల కలిగే పరిణామాలు, భావ ప్రకటనా స్వేచ్ఛ పరిమితులపై ఆందోళన రేకెత్తుతోంది

# బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాపై సీఐడీ కేసు

ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర పన్నుతున్నారని అభియోగాలు



ఢాకా: దేశం విడిచి పారిపోయిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కుట్ర పన్నుతున్నారనే అభియోగంపై హసీనాతోపాటు మరో 72 మందిపై కేసులు నమోదైనట్లు అక్కడి ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కుట్ర వ్యవహారంలో షేక్ హసీనాపై ఢాకా మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో కేసు నమోదైంది. కోర్టు ఆదేశాల మేరకు దీనిపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ (సీఐడీ) విచారణ ప్రారంభించింది. అని పోలీసు ఉన్నతాధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. గతేడాది డిసెంబర్ 19న షేక్హసీనా ఆన్లైన్లో సమావేశాన్ని ఏర్పాటుచేసినట్లు సీఐడీకి స్పష్టమైన సమాచారం ఉంది. జాయ్ బంగ్లా బ్రిగేడ్ పేరుతో వ్యవస్థను ఏర్పాటుచేసి.. తద్వారా బంగ్లాలో మళ్లీ హసీనా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలన్నది ఆ సమావేశం ముఖ్య ఉద్దేశం. ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు హసీనా కుట్ర పన్నుతున్నారంటూ సీఐడీ ఆమెపై కేసు నమోదు చేసింది. బంగ్లాదేశ్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా.. భారత్లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపైనా నేరారోపణలు నమోదయ్యాయి. ఈక్రమంలో ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ () ఇప్పటికే ఆమెకు అరెస్టు వారెంట్ జారీ చేసింది.

# మోస్ట్ పవర్‌ఫుల్ లీడర్స్

## జాతీయ ర్యాంకుల్లో తెలుగు సీఎంలు టాప్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సీఎం రేవంతడ్డి అంటే లోకల్ అనుకుంటివా. లే. నేషనల్. తెలంగాణలో సౌండ్ చేస్తే.. దేశమంతా రీసౌండ్ రావాలె. అట్లుంటది రేవంత్తోని. దేశంలోకే అత్యంత శక్తివంతుల్లో ఒకరిగా నిలిచారు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంతడ్డి. 2025 ఏడాదికి గాను ఇండియన్ ఎక్స్ప్రెస్ రిలీజ్ చేసిన 100 మంది అత్యంత శక్తివంతుల జాబితాలో 28వ స్థానంలో నిలిచారు. గత ఏడాది 39 వ ర్యాంకులో ఉండగా ఈసారి 11 స్థానాలు ఎగబాకి 28వ ర్యాంక్తో ముందుకొచ్చారు. తెలంగాణలో ప్రజాపాలనతో పాటు.. బీసీ కులగణన, డీలిమిటేషన్ వ్యతిరేక పోరాటం రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వారిని కోటీశ్వరులను చేయడం.. ఉచిత కరెంట్ ఇలా అనేక సంక్షేమ పథకాలతో తన మార్కును బలంగా చాటుతున్నారు సీఎం రేవంతడ్డి. అందుకే ఇప్పుడు రేవంత్ పేరు జాతీయ స్థాయిలో వినిపిస్తోంది. అత్యంత శక్తివంతుల్లో 28వ స్థానంలో నిలబెట్టింది.

**చంద్రబాబు లీడింగ్.. :** ఇక, మరో తెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి చెప్పేదేముంది. ఆయన జగమెరిగిన గ్లోబల్ లీడర్. ఇండియన్ ఎక్స్ప్రెస్ ర్యాంకింగ్లో 14వ స్థానంలో నిలిచారు ఏపీ సీఎం చంద్రబాబు. ఏఐ, డ్రోన్ టెక్నాలజీ.. పి 4 పాలసీలు.. అమరావతి పనులతో.. ర్యాం కింగ్లో దూసుకు పోయారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం 100 మంది జాబితాలో పవర్ఫుల్ లీడర్గా నిలబడ్డారు. జనసేనానికి 73వ ర్యాంక్ వరించింది. అటు, పుష్ప మూవీ క్రేజ్తో హీరో అల్లు అర్జున్ సైతం 92 ర్యాంక్ పొందడం విశేషం.

**టాప్ 10 లో... :** ఇండియన్ ఎక్స్ప్రెస్ రిలీజ్ చేసిన 100 మంది జాబితాలో ప్రధాని మోదీ అందరికంటే టాప్లో ఉన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా నెంబర్ 2లో నిలిచారు. విదేశాంగ మంత్రి జయశంకర్, మోహన్ భగవత్, నిర్మలా సీతారామన్, యూపీ సీఎం ఆదిత్యానాథ్, రక్షణమంత్రి ఆదిత్యానాథ్, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్గాంధీ, రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీలు ఆ తర్వాత వరుసగా మొదటి 10 స్థానాల్లో ఉన్నారు. వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీకి 81వ ర్యాంక్.. మజ్లిస్ అధినేత, హైదరాబాద్ ఎంపీ ఓవైసీకి 89 ర్యాంక్ వచ్చింది.




**క్రికెటర్లు, సినీ తారల ర్యాంకులు.. :** స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ ఈ జాబితాలో 48 వ స్థానంలో ఉండగా.. విరాట్ కోహ్లీ 72 ర్యాంక్కు పరిమితమయ్యారు. బాలీవుడ్ నుంచి హీరో షారుక్ ఖాన్కు 97, అమితాబ్ బచ్చన్ 99, హీరోయిన్ అలియా భట్ 100 ర్యాంక్తో లిస్ట్లో చివరన ఉన్నారు.

## మయన్మార్ భూకంప మృతులలో
# భారతీయులెవరూ లేరు

వెల్లడించిన విదేశాంగశాఖ



న్యూఢిల్లీః : భూకంప విలయంతో మయన్మార్లో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఇప్పటికే మృతుల సంఖ్య వెయ్యి దాటినట్లు మయన్మార్ ప్రభుత్వం వెల్లడించింది. గాయపడిన వారి సంఖ్య 2వేలకు పైగా ఉన్నట్లు పేర్కొంది. అయితే, ఇప్పటివరకైతే మరణించిన వారిలో భారతీయులు ఎవరూ లేరని భారత విదేశాంగశాఖ వెల్లడించింది. భూకంప బాధిత దేశానికి మానవతా సాయంలో భాగంగా అత్యవసర సామగ్రి, సహాయక సిబ్బందిని పంపిస్తున్నట్లు తెలిపింది. మయన్మార్లో ప్రకృతి విపత్తు చోటుచేసుకున్న వెంటనే ప్రధాని మోదీ స్పందించారు. ఆపదలో ఉన్న మయన్మార్ ప్రజలకు, ప్రభుత్వానికి అన్నివిధాలా తోడ్పాటు అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు. ఈరోజు కూడా సీనియర్ జనరల్ మిన్ ఆంగ్ హిలాయింగ్తో ప్రధాని మోదీ మాట్లాడారు. బాధిత కుటుంబాలకు భారత్ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ఉదయం ఆపరేషన్ బ్రహ్మ ప్రారంభించాము. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని భారత వాయుసేన విమానాల్లో పంపిస్తున్నాం.

సహాయక సామగ్రి చేరవేతకు భారత నౌకాదళాన్ని రంగంలోకి దించాం. నాలుగు నౌకలను సిద్ధం చేయగా.. ఐఎన్ఎస్ సావిత్రి, ఐఎన్ఎస్ సాత్పురలు ఇప్పటికే బయల్దేరాయి. భూకంపంతో కుప్పకూలిన భవన శిథిలాల కింద చిక్కుకుపోయిన వారి జాడ గుర్తించేందుకు నాలుగు రెస్క్యూ శునకాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొంటాయి. వీటికితోడు ఆగ్రా నుంచి 118 మందితో కూడిన బృందం మయన్మార్కు వెళ్లనుంది. క్షేత్రస్థాయి ఆసుపత్రిని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించనుంది అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్ధీర్ జైస్వాల్ వెల్లడించారు.

# ఒవైసీ సహా ఎవరు అడ్డుపడ్డా

● వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు ● అతి త్వరలోనే పార్లమెంట్ ఆమోదించడం తథ్యం
● మజ్లిస్ దేశద్రోహ పార్టీ ● మతం కోణంలో అడ్డుకుంటే ప్రజలే తిరగబడతారు ● దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోం ● దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది
● కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత రాజ్యాంగానికి భవిష్యత్లో ఆర్ఎస్ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందంటూ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మజ్లిస్ పార్టీయే అసలైన దేశద్రోహ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జాతీయవాద భావజాలంతో పనిచేస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు పై దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందన్నారు. ఒవైసీసహా కుహనా లౌకిక వాదులు ఎంత అడ్డుకున్నా పార్లమెంట్ లో అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదం పొందుతుందని స్పష్టం చేశారు.

దేశం ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోదని ఉద్ఘాటించారు. కరీంనగర్ లోని జిల్లా కోర్టు కాంప్లెక్స్ లోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం బండి సంజయ్ రూ.15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులంతా బండి సంజయ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్, కార్యదర్శి బేతి మహేందర్, బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు తదితరులు హాజరై ప్రసంగించారు.

అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు బిల్లు పై మజ్లిస్ నేత ఒవైసీ అడ్డగోలుగా మాట్లాడుతున్నడు. దేశమంతా వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు పలుకుతున్నరు. ఒవైసీలాంటి ఎంత మంది వచ్చినా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు. పార్లమెంట్ లో ఆమోదించి తీరుతాం. ఈ దేశ ప్రజల ఆస్తిపాస్తులు కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలు తీసుకున్నాం. దేశమంతా తిరిగి అభిప్రాయాలను సేకరించాం. పార్లమెంట్ సంఘం సమావేశమై నివేదిక కూడా సమర్పించింది. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందడం తథ్యం. మతం కోణంలో ఆలోచించి దీనిని అడ్డుకోవడం సరికాదు.

అలాంటి వారిపై ప్రజలు తిరగబడే ప్రమాదం ఉంది. వక్ఫ్ బోర్డు పేరు తీరుతో పేదలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో నాకు తెలుసు. ఈ కరీంనగర్ లోనే ఓ పేద వ్యక్తి తరతరాల నుండి ఇంటిని నిర్మించుకున్నరు. వాళ్ల తాత, ముత్తాతలు ఆ ఇంట్లోనే ఉంటున్నారు. కానీ వక్ఫ్ బోర్డు స్థలమని చెప్పి అనుమతులన్నీ రద్దు చేసి ఇబ్బంది పాల్జేశారు.

ఇలాంటివి దేశవ్యాప్తంగా ఉన్నాయి. అందుకే దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సవరణ బిల్లు రూపొందించాం. దీనిని మతం కోణంలో చూపి రెచ్చగొట్టాలని కుహనా లౌకిక వాదులు చూస్తున్నారు. ఒవైసీ సహా కుహనా లౌకిక వాదులు ఎవరు అడ్డుకున్నా ఈ బిల్లు ఆగదు... దేశ శ్రేయస్సు కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు.



● అనేక సంక్షేమ పథకాలకు మొట్టమొదటి సారి ఆద్యంపోసింది తెలుగుదేశం పార్టీనే
● నా ప్రాణం ఉన్నంత వరకు ఎన్టీఆర్ గారి ఆశయం సాధించడానికి నారా చంద్రబాబు అడుగుజాడలోనే పయనిస్తాను

# సామాజిక న్యాయం అంటే తెలుగుదేశం పార్టీ : పల్లా శ్రీనివాస్

తెలుగు తమ్ముళ్లకు, పసువు సైన్యానికి, రాష్ట్ర ప్రజానికానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలుమ తెలిపారు. శనివారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ... రాజకీయ అనిశ్చితను, రైతులను, కార్మికులను దృ‌ష్టిలో పెట్టుకొని, అన్ని వర్గాలకు రాజకీయ చైతన్యం కల్పించాలని తెలుగుదేశం పార్టీని 1982 మార్చి 29న ఎమ్మెల్యే క్వార్టర్స్ లో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు పార్టీని స్థాపించారు. ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ఇది కేవలం రాజకీయ పార్టీ కాదు. అనేక సంక్షేమ పథకాలకు తెలుగుదేశం పార్టీ ఆద్యం పోసింది. సామాజిక న్యాయం చేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ. ఎన్టీఆర్ గారి బాటలో ఆయన ఆశయాలను సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత నారా లోకేష్ గారు ముందుకు సాగుతున్నారు. వెనుకబడిన వర్గాలకు ముఖ్యంగా మహిళలకు తెలుగుదేశం పార్టీ పెద్ద పీట వేసింది. నా ప్రాణం ఉన్నంతవరకు ఎన్టీఆర్ గారి ఆశ సాధనాలు సాధించడానికి, నారా చంద్రబాబు గారి అడుగుజాడలోనే పయనిస్తాను అని అన్నారు. ప్రతీ కార్యకర్త సీఎం చంద్రబాబు గారికి, యువనేత లోకేష్ గారికి తోడుగా ఉండాలని పల్లా శ్రీనివాస్ పిలువునిచ్చారు.

# ప్రజల ఆకాంక్షలు తీర్చడానికే టీడీపీ

● ఆత్మగౌరవం పార్టీ నినాదం...తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుంది ● మహనీయుడి విజన్ టీడీపీ ● సంక్షేమ పథకాలను పరిచయం చేసింది టీడీపీనే ● పార్టీనే ప్రాణంగా భావించే పసుపు సైన్యానికి పాదాభివందనం చేస్తున్నా ● ఆటుపోట్లు, సవాళ్లు ఎదురైనా కార్యకర్తలు జెండా వదల్లేదు.. ప్రతి కార్యకర్త త్యాగాన్ని గుర్తుపెట్టుకుంటా ● పార్టీకి మనమంతా వారసులం.. పెత్తందారులం కాదు ● 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు ఒక అసాధారణ రికార్డ్ ● ఎన్నికల హామీలన్నీ నెరవేర్చుతాం ● తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు



మంగళగిరి, మార్చి 29 : రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక పెను సంచలనమని టీడీపీ అధినేత, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసమే టీడీపీ వుట్టిందన్నారు. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘనత ప్రపంచంలో ఒక్క తెలుగుదేశానికే దక్కిందని తెలి పారు. నాడు రాష్ట్రంలో పరిస్థితులు చూశాక హైదరాబాద్ వేది కగా తెలుగుదేశం పార్టీ పెడుతున్నట్లు ఎన్టీఆర్ ప్రకటకించారని గుర్తు చేశారు. టీడీపీ 43 వసంతాలు పూర్తి చేసు కున్న సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యా లయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి వ్యవస్థా కులు ఎన్టీఆర్‌కు నివాళి అర్పించారు. అనంతరం జెండా ఎగురవేసి కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు.

**రాజకీయాలకు కొత్త నిర్వచనం ఇచ్చిన ఎన్టీఆర్**

టీడీపీ స్థాపనకు ముందు రాజకీయాలంటే పెత్తందారీ వ్యవస్థ. చదువురాని వారిని ముందుపెట్టి కొందరు పెత్తనం చేసేవారు. విద్యావంతులను రాజకీయాల్లోకి తెచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. రాష్ట్రం బాగుండాలంటే యువరక్తం రావాలని ఆయన ఆలోచించారు. అప్పటివరకూ పాలనకే ప్రభుత్వాలు పరిమితం కాగా ఎన్టీఆర్ వచ్చాక సంక్షేమానికి శ్రీకారం చుట్టారు. తెలుగువారు ఉన్నంత వరకూ టీడీపీ ఉంటుంది. మనందరం పార్టీకి వారసులమేగానీ పెత్తందారులం కాదు. ఎన్నో పార్టీలు వచ్చాయి... కనుమరుగయ్యాయి. అన్ని రాజకీయ పార్టీలకంటే టీడీపీ భిన్నగా పనిచేసింది కాబట్టే నిలబడింది. టీడీపీని లేకుండా చేస్తామని విర్రవీగినవారు కాలగర్భంలో కలిసిపోయారు. టీడీపీ స్థాపించిన ముహూర్త బలం, సంకల్పం చాలా గొప్పది. చరిత్రలో తెలుగుదేశం నాటి స్వర్ణయుగం అని చెప్పుకునే రోజులు శాశ్వతంగా వస్తాయి. 43 సంవత్సరాలుగా పార్టీకి ఎన్నో సంక్షోభాలు వచ్చాయి. ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా తీసుకున్నాం. సవాళ్లు అధిగమించామంటే అందుకు కార్యకర్తల అండదండలే కారణం. పార్టీయే ప్రాణంగా బతికే పసువు సైనికులందరికీ మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నాను. ప్రజల కోసం చేసిన పనులే ఎన్టీఆర్‌ను యుగపురుషుణ్ణి చేశాయి.

**తెలుగువారి ఆత్మ గౌరవం టీడీపీ**

తెలుగువారి ఆత్మగౌరవం కోసం వుట్టిన పార్టీ తెలుగుదేశం. ఎవరైనా చరిత్ర రాస్తే టీడీపీ ఆవిర్భావానికి ముందు తర్వాత అని రాయాలి. తెలుగువారిని అభివృ‌ద్ధి పథంలో నడిపించిన పార్టీ టీడీపీ. తెలుగు వారి ఆత్మవిశ్వాసం చాటిన జెండా టీడీపీ. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింవు తెచ్చిన జెండా టీడీపీ. ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా టీడీపీ. రైతుల వెన్నంటే ఉండి కన్నీరు తుడిచిన జెండా టీడీపీ. సామాజిక న్యాయం చేస్తున్న జెండా టీడీపీ. భావితరాలకు అండగా నిలిచే జెండా మన పసువు జెండా. పసువు జెండాకు ఒక విశిష్టత ఉంది. అన్నదాతలకు అండగా నాగలి, కార్మికులకు, పారిశ్రామిక ప్రగతికి చిహ్నంగా చక్రం, నిరుపేదలకు నీడ అందించేందుకు ఇల్లు... ఈ విశిష్టతలు మన జెండాలో మాత్రమే కనిపనిస్తాయి.

**టీడీపీ స్థాపనతో బలహీన వర్గాలకు రాజకీయ అధికారం**

అప్పుడే పార్టీ స్థాపించి 43 ఏళ్లు గడిచిపోయాయా అనిపిస్తోంది. టీడీపీ వచ్చాకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలకు రాజకీయ అధికారం వచ్చింది. ఒకప్పుడు బీసీలంటే లెక్కలేనితనం ఉండేది. రాజకీయ గుర్తింవు ఉండేది కాదు. బీసీలంటే సమాజానికి వెన్నుముక అనే గుర్తింవు తెచ్చాం. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మరింత పైకి తెస్తాం. మొన్నటి ఎన్నికల్లో అన్న వర్గాలు, అన్ని కులాలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తూ సీట్లు ఇచ్చాం. భవిష్యత్ లోనూ ఏ కులం కూడా మాకు అన్యాయం జరిగింది అనే మాట రాకుండా అందరికీ న్యాయం చేస్తాము. ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకున్నాము.

**కార్యకర్తలే టీడీపీకి బలం**

నా ప్రాణసమానమైన తెలుగుదేశం కార్యకర్తలకు పాదాభివందనం చేస్తున్నాను. ఆనాడు ఎన్టీఆర్ చైతన్యరథంతో వీధుల్లోకి వెళితే 9 నెలలు ఆయనకు అండగా రాత్రంబవళ్లు కార్యకర్తలు పనిచేశారు. వస్తున్నా మీకోసం పాదయాత్రలో భాగంగా 208 రోజులు, 2,817 కిలోమీటర్లు నేను పాదయాత్ర చేస్తే నాకు అండగా నిలబడ్డారు. యువగళం పేరుతో నారా లోకేష్ 226 రోజులు, 3,112 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. 2024లో అధికారంలోకి రావడానికి దోహదం చేసిన యువగళానికి కార్యకర్తలు నీరాజనం పలికారు.

**జాతీయ రాజకీయాల్లో చెరగని ముద్ర టీడీపీది**

టీడీపీ ప్రాంతీయ పార్టీ మాత్రమే కాదు. జాతీయ భావాలు ఉండే దేశభక్తి కలిగిన పార్టీ అవకాశాలు మనకు వచ్చాయి. నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యక్తి ఎన్టీఆర్. యునైటడ్ ఫ్రంట్ ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం. ఎన్డీఏ 1, ఎన్డీఏ టూలో అలాగే ప్రస్తుతం కేంద్రంలోనూ టీడీపీ కీలకపాత్ర పోషిస్తోంది . దేశంలో మరే పార్టీకి దక్కని విధంగా పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా టీడీపీ పనిచేసింది. బాబా సాహెబ్ అంబేద్కర్ కి భారతరత్న రావడంలో ఎన్టీఆర్ కీలకపాత్ర పోషించారు. విద్యుత్ సంస్కరణలు తెచ్చింది టీడీపీనే. మౌలిక సదుపాయాల్లోనూ సంస్కరణలకు నాంది పలికాం. విద్యా సంస్కరణలు తెచ్చాం. టీడీపీ ముందుచూవుతోనే సంపద సృ‌ష్టి సాధ్యమైంది. ఆనాడు టీడీపీ ప్రారంభించిన పనుల వల్ల దేశంలోనే ఎక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. టీడీపీ మొదటినుంచి కార్యకర్తల కోసం ఆలోచించిన పార్టీ. ఒక కార్యకర్తను నడిరోడ్డుపై చంపినప్పుడు ఎంతో బాధపడ్డాను. నేను నిద్రపోని రోజులున్నాయి. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల పిల్లలను చదివించే బాధ్యత తీసుకున్నాం. ఎన్నో సవాళ్లు వచ్చాయి. 43 ఏళ్ల సుధీర్ఘ ప్రయాణంలో మీ త్యాగాలు చూశాను. మీ కష్టాలు చూశాను. మీ ధైర్యసాహసాలు చూశాను. 2019-24లో మీరు పడిన బాధలు చూశాను. మీ ఆస్తులను ధ్వంసం చేశారు. టీడీపీని వదిలేస్తే నీ ప్రాణం ఉంటుందని చంద్రయ్య మెడపై కత్తి పెట్టారు.. కానీ నా ప్రాణం పోయినా పర్లేదు టీడీపీ జెండా వదలను అని తుదిశ్వాస వదిలాడు. మీ త్యాగాలను నేను మరిచిపోలేను. గత పాలకులు విష సంస్కృ‌తి తెచ్చారు. కార్యకర్తల త్యాగాలు గుర్తుంచుకుంటాం. నేను బయటకువస్తే కిలోమీటర్ల కొద్దీ పరుగెత్తిన కార్యకర్తలు ఉన్నారు. రాజకీయ కక్షలకు టీడీపీ దూరం. అదే సమయంలో మంచికి మంచి.. ఎవరైనా చెడు చేసి తప్పించుకోవాలంటే తాట తీస్తాం. కార్యకర్తలు హుషారుగా ఉంటే టీడీపీకి ఓటమి లేదు. కార్యకర్తల్లో జోష్ తగ్గితే విపక్షాలకు కొమ్ములు వస్తాయి. కుటుంబ పెద్దగా మిమ్మల్ని ఆదుకునే బాధ్యత తీసుకుంటాం. కార్యకర్త ఫస్ట్... నాయకుడు తర్వాత. నాయకులు వస్తుంటారు. కానీ కార్యకర్తలు శాశ్వతంగా ఉంటారు. 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన టీడీపీ జనరల్ సెక్రటరీ నారా లోకేష్, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను..

**ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం**

దగా పడ్డ ఏపీని నిలబెట్టి, రాష్ట్రాన్ని వునర్ నిర్మించాలని టీడీపీ, బీజేపీ, జనసేన కలిశాయి. 93 శాతం స్ట్రైక్ రేట్ సాధించాం. మనపై ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అప్పులు చేసి సంక్షేమం ఇస్తే కొన్నాళ్లకు ఆగిపోతాయి. గత పాలకులు రూ.9 లక్షల 74 వేల కోట్ల అప్పులు మిగిల్చారు. అభివృ‌ద్ధి ఆగిపోయే పరిస్థితి వచ్చింది. రాష్ట్రాన్ని అభివృ‌ద్ధి చేసే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది. రూ.200 పింఛన్ రూ.2000 వేలకు పెంచాం. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఏడాదికి రూ.250 చొప్పున రూ.వెయ్యి పెంచదానికి ఐదేళ్ల సమయం తీసుకున్నారు. కానీ మనం అధికారంలోకి రాగానే ఒకేసారి రూ.3 వేలు నుంచి రూ.4 వేలకు పింఛను పెంచాం. దివ్యాంగుల పింఛను రూ.6000కు పెంచాం. డయాలసిస్ రోగులకు రూ.10000 ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15,000 ఇస్తున్నాం. ఇదంతా కేవలం మానవత్వంతోనే చేస్తున్నాం. పింఛన్లకు ఏడాదికి రూ.33వేల కోట్లు వెచ్చిస్తున్నాం. అన్నా క్యాంటీన్లు పెట్టాం, దీపం 2 కింద ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఏప్రిల్ , మే నెలలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం అందిస్తాం. మత్స్యకారులకు రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. గత ఐదేళ్లలో నిలిపేసిన అమరావతి, పోలవరం పనులు తిరిగి ప్రారంభించాం.

**పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం**

ఓ వైవు సంక్షేమం, అభివృ‌ద్ధి చేస్తూనే రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్నాము. రామాయపట్నంలో రూ.90 వేల కోట్ల వ్యయంతో బీపీసీఎల్ రిఫైనరీ వస్తోంది. నక్కపల్లిలో రూ.లక్ష కోట్ల పెట్టుబడితో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పెట్టేందుకు ముందుకొచ్చింది. రూ.లక్షా 90 వేల కోట్ల పెట్టుబడితో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ పెట్టబోతోంది. రూ.65 వేల కోట్లతో బయో ఫ్యూయల్ అందించేందుకు రిలయన్స్ ముందుకొచ్చింది. రేవు ఉగాది పండుగ రోజున పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ4 కు శ్రీకారం చుడుతున్నాం.



# ఎత్తిన పసుపు జెండా దించని సైన్యమే మన బలం!



● కార్యకర్త గుర్తింపు కోసం ఇంటా, బయటా పోరాడతా ● పనిచేసే వారికే పదవులు ఇవ్వాలన్నది మా విధానం ● పార్టీలో యువరక్తం నింపేందుకు సహకరించండి ● సంక్షేమ సారధి ఎన్టీఆర్... అభివృద్ధి ప్రదాత చంద్రన్న ● టిడిపి ఆవిర్భావ సభలో ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

అమరావతి: పసువు జెండా మనకు ఎమోషన్43 ఏళ్ల ప్రయాణం లో ఎన్నో విజయాలు చూసాం, మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం.. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసువు జెండా మాత్రం దించని కేడర్ మనకు మాత్రమే సొంతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం, మొదటి గెలువు ఒక చరిత్ర. రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా, వాటిని తిరగరా యాలన్నా అది మనకే సాధ్యం. మూడు అక్షరాలు తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడకొట్టాయి. ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. అవి మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం... ఆ ప్రభంజనం పేరే ఎన్టిఆర్. విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీకి వునాది వేసారు. ఆ ముహూర్తబలం గొప్పది.. వునాది గట్టిది. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసిన దమ్మున్న నాయకుడు అన్న ఎన్టీఆర్. 43ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. ప్రత్యర్థులు మీద పడుతున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత లాంటి కార్యకర్తలు మన ధైర్యం. మెడ మీద కత్తి పెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై టిడిపి, జై చంద్రబాబు అంటూ ప్రాణాలొదిలిన చంద్రయ్య లాంటి కరుడుగట్టిన కార్యకర్తలు మన పౌరుషం. ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ నుంచి కదలని మంజుల లాంటి కార్యకర్తలు మన దమ్ము. 43ఏళ్లుగా పార్టీకి, పసువు జెండాకు కాపలా కాస్తున్న పసువు సైన్యానికి నా పాదాభివందనం.

**తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన ఎన్టీఆర్**

సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు అన్నారు అన్న సిద్ధాంతంతో అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటివరకూ ఎన్నికష్టాలు ఎదురైనా అదే స్ఫూర్తితో పనిచేస్తున్నాం. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్ – దేశానికి అభివృ‌ద్ధిని పరిచయం చేసింది మన పేదల పెన్నిధి చంద్రన్న. తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీకి తెలిసేలా చేసింది అన్న ఎన్టీఆర్ – తెలుగువారిని ప్రపంచపటంలో పెట్టింది చంద్రన్న. రూ.2 లకే కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు, మహిళలకు ఆస్తిహక్కు, వృ‌ద్ధాప్య పింఛను లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశానికి పరిచయం చేసింది టిడిపి. చదువుకున్న యువతకు సీట్లు ఇచ్చింది టిడిపి. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసింది టిడిపి బిసిలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం ఇచ్చింది టిడిపి. కుల వివక్ష లేకుండా చేసింది టిడిపి.

**మనకు గల్లీ తెలుసు... ఢిల్లీ తెలుసు!**

మనకి గల్లీ పాలిటిక్స్ తెలుసు – ఢిల్లీ పాలిటిక్స్ తెలుసు. జాతీయ రాజకీయాల్లోనూ సైకిల్ ముద్ర ఉంది. కేంద్ర ప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినా ఎప్పుడూ స్వార్థానికి వాడుకోలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని చెప్పిన ఏకైక పార్టీ టిడిపి. అబ్దుల్ కలాం గారిని రాష్ట్రపతి చేయడం లో మన కృ‌షి ఉంది. జిఎంసి బాలయోగి గారిని పార్లమెంట్‌కు మొదటి దళిత స్పీకర్ చేసింది మనమే. అంబేద్కర్ గారికి భారతరత్న రావడంలో కీలకపాత్ర పోషించాం. హైవేల నిర్మాణం, విద్యుత్, టెలికం, ఐటీ రంగాలు, డిజిటల్ పేమెంట్స్ ఇలా అనేక సంస్కరణలు తీసుకురావడం లో కీలక పాత్ర పోషించాం. తెలుగు దేశం జెండా పీకేస్తాం అని ఎంతో మంది వచ్చారు. అలాంటి వారు అడ్రెస్స్ లేకుండా పోయారు.

2019 వరకూ మనం చూసిన రాజకీయం వేరు, 2019 నుండి 2024 వరకూ మనం చూసిన రాజకీయం వేరు. అయిదేళ్లు గతంలో ఎన్నడూ చూడని అరాచక పాలనను మనం ఎదుర్కొన్నాం. మన దేవాలయం పై దాడి చేస్తే వెన్నుచూపకుండా ఎదురునిలబడ్డాం. మన అధినేత ఇంటికి తాళ్లు కడితే తాళ్లు తెంచుకొని పోరాడాం. క్లైమోర్ మైన్ల కే భయపడని బ్లడ్ మనది. కామిడీ పీసులకు భయపడతామా? నలుగురు ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం అన్నవారికి ప్రతిపక్ష హోదా లేకుండా ఇంటికి పంపాం. ప్యాలెస్ లు బద్దలు కొట్టాం. 2024 ఎన్నికల్లో మన స్ట్రయిక్ రేట్ 94 శాతం. 58 శాతం ఓట్ షేర్. 8 ఉమ్మడి జిల్లాలు క్లీన్ స్వీప్ చేశాం. మొన్న జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 65 శాతం ఓట్ షేర్ సాధించాం. ప్రజలు ప్రజా ప్రభుత్వం కావాలని కోరుకున్నారు. వారి ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంది.

**పేదరికం లేని సమాజమే టిడిపి లక్ష్యం**

పేదరికం లేని సమాజమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. రూ.200 పెన్షను రెండు వేలు చేసింది మనమే. ఇప్పుడు నాలుగు వేల పెన్షన్ ఇస్తుంది మనమే. దివ్యాంగులకు రూ.6వేలు, పూర్తిగా మంచానికి పరిమితం అయిన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తుంది మనమే. దీపం పథకం కింద ఉచితంగా సుమారుగా కోటి సిలిండర్లు అందజేశాం. 16,347 పోస్టులతో త్వరలోనే డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే మ్యానిఫెస్టోలో ఇచ్చిన 177 హామీల్లో పూర్తి స్థాయిలో అమలు చేసినవి 55, పాక్షికంగా అమలు చేసినవి 49 అంటే దాదావు సగానికి పైగా హామీలు అమలయ్యాయి.

# టీడీపీతోనే బడుగులకు రాజ్యాధికారం

● ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ ● టీడీపీలోనే కార్యకర్తలకు గౌరవం ● సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పర్యవేక్షణలో పార్టీ మరింత పటిష్టం ● మహానాడులోగా అన్ని పదవుల పంపకం పూర్తి ● పెనుకొండలో భారీ ఎత్తున దేశం ఆవిర్భావ దినోత్సవం ● పట్టణంలో భారీ ర్యాలీ...రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ ● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత




పెనుకొండ : టీడీపీ వల్లే బడుగులకు రాజ్యాధికారం సాధ్యమైందని, సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో అన్న ఎన్టీఆర్ జీవించే ఉంటారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. కష్టపడే ప్రతి కార్యకర్తకూ పార్టీ ప్రాధాన్యమిస్తోందన్నారు. దేశంలోనే తొలిసారి కార్యకర్తలకు జీవిత బీమా కల్పించిన పార్టీ కూడా టీడీపీయేనని స్పష్టంచేశారు. 43వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెనుకొండలో మంత్రి సవిత నేతృ‌త్వంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయంలో పసువు జెండాను మంత్రి ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. సూర్య చంద్రులు ఉన్నంత వరకూ అన్న ఎన్టీఆర్ జీవించే ఉంటారన్నారు. టీడీపీ స్థాపనతోనే బడుగు, బలహీన వర్గాలకు గుర్తింవు లభించిందన్నారు. అన్న ఎన్టీఆర్ ప్రోత్సాహంతో బడుగులు రాజ్యాధికారంలో భాగస్వామ్యయ్యారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు టీడీపీని మరింత పటిష్ట పరిచారన్నారు. ఒకవైవు పార్టీ అభివృ‌ద్ధికి ప్రాధాన్యమిస్తూ, అభివృ‌ద్ధిపథంలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేలా నిరంతరం కృ‌షి చేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేశ్ కృ‌షితో టీడీపీ కార్యకర్తలకు ప్రాధాన్యం లభిస్తోందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తకు రూ.5 లక్షల జీవిత బీమా అందేలా మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకున్నారన్నారు. పేద కార్యకర్తలు అనారోగ్యానికి గురైతే వారికి అండగా ఉంటున్నారన్నారు. కార్యకర్తల బిడ్డల చదువుకు, వివాహాలకు సైతం మంత్ర లోకేశ్ భరోసా ఇస్తున్నారన్నారు. కోటీ 2 లక్షల మంది కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేసుకుని, దేశంలోనే అతిపెద్ద రాజకీయ కుటుంబంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు. మే నెలాఖరులో జరిగే టీడీపీ మహానాడుకు కడప వేదికైందని మంత్రి సవిత వెల్లడించారు. మహానాడులో పార్టీ కమిటీలతో పాటు అనుబంధ కమిటీల పదవులను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. దీంతో ప్రతి బూత్ కు నలుగురు యువకులను నియమించనున్నట్లు తెలిపారు. వారికి ఉపాధి అవకాశాలు కూడా పార్టీయే చూసుకుంటుందన్నారు. నామినేటెడ్ పదవులు సైతం భర్తీ చేస్తున్నా మన్నారు. పార్టీ కోసం కష్టపడిని కార్యకర్తలకే పదవుల్లో ప్రాధాన్యమిస్తు న్నామన్నారు.

**పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి...**

ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందజేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. దీపం పథకం-2కు సంబంధించి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటిని పరిష్కరించి, అర్హులకు పథకం ఫలాలు అందజేయాలని కార్యకర్తలకు మంత్రి సవిత సూచించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారన్నారు.

# ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వచ్చే పది రోజుల్లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందని, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం మంగళగిరిలో పార్టీ కార్యాలయంలో ఆయన ప్రసంగించారు. ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని, జూన్‌లో పాఠశాలలు తెరిచేలోపు నియామకం చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. గతంలోనేడీఎస్సీ నోటిఫికే షన్ ఇచ్చేందుకు ఏపీ ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించింది. ఈ మేరకు కేబినెట్లోనూ తీర్మానం చేసింది.మెగా డీఎస్సీ ద్వారా మొత్తం 16,347 పోస్టులను భర్తీ చేయనుంది. ఆయా జిల్లాల్లోని స్థానికుల తోనే 80 శాతం ఉపాధ్యా య ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పాఠశాల విద్యా శాఖ పరిధిలో 13,661 పోస్టులు, సంక్షేమ శాఖ పరిధిలో 439, బీసీ సంక్షేమ శాఖ పరిధిలో 170, ఎస్టీ సంక్షేమ శాఖ పరిధిలో 2,024 ఖాళీలు ఉన్నాయి. అలాగే విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ పరిధిలో 49, బాల నేరస్తులకు విద్యా బోధన కోసం 15 టీచర్ పోస్టులు ఉండనున్నాయి.

# మరో రెండు హామీల అమలుపై సీఎం నిర్ణయం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మరో రెండు ప్రధాన హామీలను ఏప్రిల్ నెలలో కూటమి ప్రభుత్వం అమలు పరచనున్నది. ఎప్పటి నుంచో వేచి చూస్తున్న నిరుద్యోగులకు సంతోషం కలిగించే విధంగా మెగా నోటిఫికేషన్ విడుదల చేయనున్నది. సూపర్ సిక్స్ పథకాల్లో ఇప్పటికే ఉచిత గ్యాస్ అమలు చేస్తున్నారు. 2025-26 బడ్జెట్ లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కోసం నిధులు కేటాయించారు. అమలు దిశగా కసరత్తు కొనసాగుతోంది. ఇక, తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు యువత, మహిళలకు సంబంధించి కీలక అంశాలను ప్రస్తావించారు. త్వరలో అమలు చేయబోయే నిర్ణయాలను వెల్లడించారు. చంద్రబాబు ప్రకటన ఈ రోజు (శనివారం) టీడీపీ 43 ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తోంది. ఈ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేసారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత పెన్షన్ల పెంవుతో పాటుగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ పైన సంతకం చేసారు. 16,347 డీఎస్సీ పోస్టులు భర్తీకి నిర్ణయం తీసుకున్నారు. పోస్టుల వివరాలు వెల్లడించారు. జనవరిలోనే ఈ నోటిఫికేషన్ జారీ చేస్తామని చెప్పుకొచ్చారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తయిన తరువాత విడుదల చేయాలని నిర్ణయించారు. ఇప్పుడు ఆ ప్రక్రియ కొలిక్కి రావటంతో మార్గం సుగమం అయింది. రెండు పథకాల అమలు ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు డీఎస్సీ నోటిఫికేషన్ పైన ప్రకటన చేసారు. ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మేలో తల్లికి వందనం పథకం అమలు చేస్తామని ప్రకటించారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి రూ 15 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పుకొచ్చారు. మార్గదర్శకాలను త్వరలోనే విడుదల చేస్తామని వివరించారు.

# ఎన్టీఆర్ మరణంతోనే టీడీపీ చనిపోయింది



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రస్తుతం ఉన్న టీడీపీ చంద్రబాబు వెన్నుపోటు నుంచి వుట్టిన పార్టీగా మాజీ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు.. ఎన్టీఆర్ టీడీపీ ఏర్పాటు చేసే సమయంలో చంద్ర బాబు ఎక్కడ ఉన్నారో చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. అవకాశ వాద రాజకీయాలతో అధికారంలోకి వచ్చిన నేతగా బాబును పోల్చారు.. ఏనాడైనా తెలుగుదేశం జెండా ఒంటరిగా ఎగిరిందా అని అంబటి ప్రశ్నించారు. ఇతర పార్టీల జెండాలు పక్కన పెడితే కానీ టీడీపీ జెండా ఎగరలేదని ఎద్దేవా చేసారు. తెలుగు దేశం కు ఒంటరిగా ఎన్నికలకు వెళ్లే ధైర్యం లేదని అంబటి పేర్కొన్నారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ చేయాలని అనుకున్నాం, కానీ ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత చూస్తే చేయలేకపోతున్నామని అంటున్నారని చెప్పుకొచ్చారు. సిద్దాంతాలతో పని లేకుండా అధికా రమే పరమావధిగా ఎవరితోనైనా జత కడతారని విమర్శించారు. అధికారం కోసం బీజేపీతో, తరువా త కమ్యూనిస్ట్ లతో, మళ్ళీ బీజేపీతో, ఇప్పుడు జనసేనతో జత కట్టారన్నారు. అవసరం తీరిన తరువాత ఆ పార్టీలను పక్కకుతోసేయడంలో చంద్రబాబు దిట్ట అంటూ అంబటి ధ్వజమెత్తారు. ఇక, చంద్రబాబు వారసత్వంను లోకేష్ రాజా వుణికివుచ్చుకున్నారని విమర్శించారు. రెడ్ బుక్ రాజ్యాంగం గత ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని విపరీతంగా సంపాదించారని అంబటి ఆరోపిం చారు. ఇప్పుడు మళ్ళీ మంత్రి అయిన తరువాత అధికార మదంతో మాట్లాడుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేసారు.

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ పాటుపడ్డారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిఎన్టీఆర్ పేదల పక్షపాతి అని ఆయన స్ఫూర్తితో పేదరికం లేని సమాజం కోసం సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని నారా భువనేశ్వరి అన్నారు. సామాజిక న్యాయం కోసం ఎన్టీఆర్ ఎనలేని కృ‌షి చేశారని, ఆయన అడుగుజాడల్లో సీఎం చంద్రబాబు పయనిస్తున్నారని అన్నారు. 4వ రోజు కుప్పం పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి వూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కుప్పంలో కార్యకర్తల సమక్షంలో జరువుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నత కోసమే ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని ఆమె పేర్కొన్నారు. అదే విధంగా కేవలం 9 నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృ‌ద్ధి చెందాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆమె తెలిపారు. ఎన్టిఆర్ ఆశయాలకు అనుగుణంగానే సీఎం చంద్రబాబు పార్టీని ముందుకు తీసుకువెళ్తున్నారని, పేదలందరికీ సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటున్నారని నారా భువనేశ్వరి తెలిపారు.

# నేటితో ముగియనున్న చేనేత ఎగ్జిబిషన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చేనేత ఎగ్జిబిషన్ కు విశేష ఆదరణ లభించడం హర్షనీయమని రాష్ట్ర చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి అన్నారు. విజయవాడ పట్టణంలోని శేషసాయి కళ్యాణమండపంలో ప్రదర్శిస్తున్న చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాల్స్ ను శనివారం అధిక సంఖ్యలో ప్రజలు సందర్శించారని చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి మాట్లాడుతూ నగర ప్రజల ఆదరణతో ఇప్పటి వరకు రూ. 50లక్షల అమ్మకాలు జరగాయని, అందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారంతో చేనేత ఎగ్జిబిషన్ ముగియనుందని, పట్టణ వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలువునిచ్చారు. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, వులగర్త, బందరు, మంగళగిరి చీరలు మరియు డ్రెస్ మిటిరీయల్స్, చీరాల చీర లు, డ్రెస్ మెటీరీయల్స్, వెంకటగిరి, ధర్మవరం, మదనపల్లి, ఎమ్మిగనూరు, గద్వాల్, కాంచీవురం, పోచంపల్లి, చీరల స్టాల్స్, తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూ కాశ్మీర్, బీహార్, జార్ఖండ్, ఉత్తర్రప్రదేశ్ లకు చెందిన 89 స్టాల్స్ ప్రదర్శనలో ఉన్నాయ న్నారు. ప్రతీ ఒక్కరూ చేనేత వస్త్రాలను ఆదరించాలని ఆమె పిలువునిచ్చారు. చేనేత వస్త్రాల అమ్మకాల ప్రోత్సాహకంలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. నేతన్నలకు ఏడాదిపాటు పని కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదన్నారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెటింగ్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి అన్నారు.


# షడ్రుచుల సమ్మేళనం

# ‘ఉగాది’

## తెలుగువారి కొత్త సంవత్సరం
## పంచాంగ శ్రవణాల నడుమ ఆనందోత్సవం

**మార్చి 30 ఆదివారం శ్రీ విశ్వవసునామ సంవత్సరం మొదలు కానుంది. అయితే తెల్లవారుజామున నిద్రలేచి తలస్నానం చేసి పూజలు జరుపుకుంటారు. దీనికి శుభ సమయం ఉదయం ఐదు నుంచి 7:30 గంటల మధ్యలో స్నానం, పూజలు కూడా నిర్వహించాలి. అయితే ఆ రోజు కచ్చితంగా ఏదో ఒక నూతన వస్త్రం కూడా ధరించాలని పండితులు చెబుతుంటారు. ఉగాది పండుగ రోజు పచ్చడి కూడా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంది. షడ్ రుచుల పచ్చడి మన జీవితంతో ముడిపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉగాది పండుగ రోజు కచ్చితంగా ఉగాది పచ్చడి తయారు చేసుకుంటారు.ఉగాది అంటే యుగాది.. కొత్త సంవత్సరం ప్రారంభం మార్చి 29న శ్రీక్రోధినామ సంవత్సరం ముగిసింది. ఇక 30వ తేదీ నుంచి శ్రీ విశ్వవస్తునామ సంవత్సరం ప్రారంభం కానుంది. ఈ ఉగాదికి సంబంధించిన వివరాలలోకి వెళితే ...**

***కాలాన్ని ఎవరూ ఆపలేరు... దానికి ఎదురెళ్లడం ఎవరికీ సాధ్యపడే విషయం కాదు. పురాణాల ప్రకారం తెలుగు సంవత్సరాలు 60.. తెలుగు మాసాలు 12.. మాసము అంటే నెల అని అర్థం.. తెలుగు నెలల్లో మొదటిది.. చైత్రమాసం.. చైత్రమాసం మొదటి రోజున అంటే పాడ్యమి రోజున కృత యుగం ప్రారంభమైందని పురాణాల ద్వారా తెలుస్తుంది. అందుకే ఆ రోజున( 2025, మార్చి 30) ఉగాది పండుగ జరుపుకుంటాం. ఇప్పుడు ఉగాది పండుగ ఎలా ప్రారంభమైంది.. దాని విశిష్టత ఏమిటి.. మొదలగు విషయాలను ఒకసారి తెలుసుకుందాం. . .***



ఉగాది అంటే యుగానికి ఆరంభం. యుగంంఆది= యుగాది.. ఇది కాస్త కాల క్రమేణ ఉగాదిగా మారింది. ఒక్కో ఏడాది వచ్చే ఉగాదిని ఒక్కో పేరుతో పిలుస్తారు. అంటే ఆసంవత్సరం పేరుతో ఉగాది పండుగగా మారింది. ఈ ఏడాది అంటే క్రోధినామ సంవత్సరం మార్చి 29న ముగుస్తుంది. ఆ తరువాత మార్చి 30 నుంచి శ్రీ విశ్వావశు నామ సంవత్సరం ప్రారంభకానుంది.

ఉగాది పండుగ రోజు అన్ని ఆలయాల్లో పండితులు పంచాంగ శ్రవణం ఉంటుంది. దీని ద్వారా కొత్త సంవత్సరంలో గ్రహస్థితులు ఎలా ఉన్నాయి.. పంటలు ఎలా పండుతాయి.. ఏ రాశి వారికి ఎంత మేరకు అనుకూలంగా ఉంటుంది. దేశంలో జరిగే విశేషాలు.. వర్షాలు ఎలా పండుతాయి.. ఇలా భవిష్యత్తును అంచనా వేస్తూ పంచాంగం లో ఉన్న విషయాలను భక్తులకు అర్ధమయ్యే రీతిలో వివరిస్తారు. వ్యక్తిగత గోచార ఫలితాలు, గ్రహగతులు వంటి విషయాలు తెలుసుకోవడం వలన ఏవైనా గ్రహాలకు పరిహారం చేయించాల్సి వచ్చినా ముందుగా చేయించుకోవడం వలన గ్రహగతుల వలన కలిగే బాధ నుంచి ఉపశమనం పొందవచ్చు.

ఉగాది పండుగ వెనక ఉన్న కథనాన్ని ఒక్కొక్కరూ ఒక్కో విధంగా చెప్తారు. ఉగాది... ‘ఉగ’ అంటే నక్షత్ర గమనం, జన్మ, ఆయుష్షు అని అర్థాలు ఉన్నాయి. వీటికి అది ఉగాది అంటే ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతి జీవి ఆయుష్షుకు మొదటిరోజునే ఉగాదిగా మారిందంటారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడే కలియుగం మొదలైందని, త్రేతాయుగంలో ఉగాది రోజే శ్రీరాముడికి పట్టాభిషేకం జరిగిందని మరో కథనం. ఈ రోజే శ్రీమహావిష్ణువు మత్స్యావతారంలో సోమకాసురుని సంహరించి వేదాలను బ్రహ్మకు అప్పగించాడని పురాణాల్లో ఉంది. బ్రహ్మదేవుడు సృష్టిని మొదలు పెట్టిన రోజే ఉగాదని అంటారు. మొదటి తెలుగు చక్రవర్తి శాలివాహనుడు ఉగాది రోజునే సింహాసనాన్ని అధిష్టించాడనేది కూడా ప్రచారంలో ఉంది.

మన సంప్రదాయంలో ఏ పండుగను చూసినా అది ప్రకృతితో ముడిపడి ఉంటుంది. అందులోనూ ఉగాది అయితే... దాన్ని ఏ కోణంలో చూసినా ప్రకృతి ఆధారంగానే కనిపిస్తుంది. వసంత రుతువు వచ్చిందని తెలియజేసే పండుగ పచ్చడి ఒక ఔషధం. ఉగాది.. ఉగాది నాటికి చుట్టు పక్కన ఏ చెట్టును చూసినా లేత ఆకులతో పచ్చగా కనువిందు చేస్తుంటుంది. ఆ సంతోషం కోయిల పాటల్లో, నెమలి నాట్యాల్లో కనిపిస్తుంది. వసంతుడి ఆటల్ని చూసి మనసు పరవశించి పోకుండా ఒడగలదా! హిందువుల పండుగలు సంస్కృతి సంప్రదాయాలను అనుసరించి జరుపుకుంటాము. ఉన్నంతలో ప్రతి పండుగను సంప్రదాయంగా జరుపుకోవాలి. దీని ద్వారా పిల్లలకు పండుగలు.. వాటి ప్రాముఖ్యత గురించి తెలుస్తుంది. అప్పుడు భవిష్యత్ తరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను భద్రంగా అందించిన వాళ్లమౌతాము







**‘యుగానికి ఆది’ – ఉగాది :** ఉగాది అంటే యుగానికి ఆది అని అర్థం. అందుకే ఈ పండుగకు యుగంఆది యుగాది లేదా ఉగాది అని పేరు వచ్చింది. తెలుగు పంచాంగం ప్రకారం వచ్చే చైత్ర శుద్ధ పాడ్యమి నాడు కృత యుగం ప్రారంభమైంది కాబట్టి ఆనాటి నుంచి చైత్రశుద్ధ పాడ్యమి రోజున మనం ఉగాదిగా జరుపుకుంటాం. కాలక్రమేణా అదే ఉగాది పండుగ అయింది.

**ఉగాది పండుగ వెనుక ఉన్న పురాణ గాధ :** శ్రీ మహావిష్ణువు వేదాలను అపహరించిన సోమకుని వధించి ఆ వేదాలను బ్రహ్మ దేవునికి అప్పగించిన శుభ తరుణాన్ని పురస్కరించుకొని విష్ణువు ప్రీత్యర్థం ‘ఉగాది’ పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చిందని పురాణప్రతీతి.

**సృష్టికి ఆది ఉగాది :** అలాగే చైత్ర శుక్ల పాడ్యమి నాడు ఈ విశాల విశ్వాన్ని బ్రహ్మ దేవుడు సృష్టించాడు కాబట్టి బ్రహ్మ సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపబడుతుందని కూడా పెద్దలు అంటారు.



**ప్రకృతి పండుగ ఉగాది పండుగ :** వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే ఈ ఉగాది పండుగ ప్రధానంగా ప్రకృతి పండుగ. శిశిరంలో ఆకులు రాలిపోయి మోడుగా మారిన చెట్లన్నీ వసంతం రాగానే కొత్త చిగుళ్లు తొడిగి ప్రపంచమంతా పచ్చగా మారి ప్రకృతి కాంత పరవశించే సమయంలో జరుపుకునే పండుగ ఈ ఉగాది.



**ఉగాది పండుగ శోభ :** ఉగాది పండుగ రోజు వేకువనే నిద్ర లేచి అభ్యంగన స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించాలి. మామిడి తోరణాలు, పూల మాలలతో ఇంటి గుమ్మాలను అలంకరించాలి. పూజామందిరాన్ని శుభ్రం చేసుకుని గణపతి, లక్ష్మీదేవిని, ఇష్టదైవాన్ని, కుల దైవాన్ని ప్రతిష్ఠించుకోవాలి. దీపారాధన చేసి అష్టోత్తర శతనామాలతో ఇష్టదైవాన్ని పూజించాలి. ఈసారి ఉగాది ఆదివారం వచ్చింది కాబట్టి ఈ రోజు సూర్యునికి అర్ఘ్యం ఇవ్వడం, ఆదిత్య హృదయం పారాయణ చేయడం వలన మంచి ఆరోగ్యం చేకూరుతుందని విశ్వాసం.

**షడ్రుచుల ఉగాది పచ్చడిలో అంతరార్థం :** ఉగాది పండుగలో ప్రధానమైనది ఉగాది పచ్చడి. తీపి, కారం, చేదు, పులుపు, వగరు, ఉప్పు వంటి షడ్రుచుల సమ్మేళనమే ఈ ఉగాది పచ్చడి. ఇందులో తీపి కోసం బెల్లం, వగరు కోసం అప్పుడే వస్తున్న లేత మామిడి పిందెలు, పులుపు కోసం చింతపండు, రుచి కోసం ఉప్పు, చేదు కోసం లేత వేప పువ్వులు, కారం కోసం పచ్చి మిరపకాయలు వేసి ఈ ఉగాది పచ్చడిని తయారు చేస్తారు. ఇలా పచ్చడి చేసుకోవడం వెనుక గల అంతరార్ధం ఏమిటంటే ఈ సంవత్సరమంతా మన జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరించగల స్థిత ప్రజ్ఞతను సాధించడమే! ఉగాది పచ్చడిని దేవుని వద్ద ఉంచి పూజ చేసి, పిండి వంటలు, మహా నైవేద్యం సమర్పించాలి. అనంతరం కుటుంబ సభ్యులంతా మొదటగా ఉగాది పచ్చడి స్వీకరించాలి. అనంతరం బంధుమిత్రులతో కలిసి విందు భోజనాన్ని ఆరగించాలి.

**ఉగాది పచ్చడిలోని శాస్త్రీయత :** మన పండుగలు, ఆచారాలు సంప్రదాయాల వెనుక ఎంతో శాస్త్రీయత దాగి ఉంటుంది. ఆరోగ్యపరంగా చూస్తే వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే కొన్ని రకాల వ్యాధులకు విరుగుడు ఈ వేపపువ్వు వేసి చేసిన ఉగాది పచ్చడి.



**వసంత ఋతువుకు శోభనిచ్చే కోకిల గానం**
మామిడి చెట్టుకు కొత్తగా వస్తున్న మావి చిగురులు తిని కమ్మగా గానం చేసే కోయిల గానం వసంత ఋతువు ఆరంభాన్ని తెలుపుతుంది.

**సకల పాపహరణం పంచాంగ శ్రవణం :** ఇక ఉగాది సాయంత్రం తెలుగు రాష్ట్రాలలోని అన్ని ఆలయాల్లో పంచాంగ శ్రవణం కన్నుల పండుగగా జరుగుతుంది. పంచాంగ శ్రవణం ద్వారా నూతన సంవత్సరంలో గ్రహగతులు ఎలా ఉన్నాయి, దేశంలో పంటలు ఎలా పండుతాయి, వర్షాలు ఎలా కురుస్తాయి, దేశంలో యుద్ధాలు వంటివి జరిగే అవకాశాలు ఉన్నాయా వంటివి తెలుసుకోగలుగుతాం.

అలాగే మన వ్యక్తి గత గోచార ఫలితాలు, గ్రహగతులు వంటి విషయాలను కూడా తెలుసుకోగలుగుతాం. ఇలా తెలుసుకోవడం వలన ఏవైనా గ్రహాలకు పరిహారం చేయించాల్సి వచ్చినా ముందుగా చేయించుకోవడం వల్ల గ్రహగతుల వలన కలిగే బాధల నుంచి ఉపశమనం పొందవచ్చు.

**ఆకట్టుకునే కవి సమ్మేళనం :** ఇక మన తెలుగు రాష్ట్రాలలో ఉగాది పండుగ రోజు సాయంత్రం కవి సమ్మేళనం అద్భుతంగా జరుగుతుంది. ఈ రోజున కవులను, పండితులను ప్రభుత్వం వారు తగు రీతిలో సత్కరిస్తారు. ఇక అష్టావధానం, శతావధానం, సహస్రావధానం వంటి కార్యక్రమాలు కూడా కన్నుల పండుగగా, వీనులవిందుగా జరుగుతాయి.

**శ్రీనివాసుని సన్నిధిలో కొలువు :** తిరుమల శ్రీనివాసుని ఆలయంలో ఈరోజు ఉగాది కొలువును ప్రత్యేకంగా నిర్వహిస్తారు.

**పండుగలు, సంప్రదాయాలు మర్చిపోవద్దు :** పండుగలు మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలు. అంతేకాదు పండుగ పది గండాలను పోగొడుతుందని పెద్దలు అంటారు. మనకు ఉన్నంతలో ప్రతి పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ద్వారా మన పిల్లలకు ఏ పండుగ ఎలా జరుపుకోవాలో తెలపాలి. మన భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను భద్రంగా అందించాలి.

ఈ ఉగాది అందరి ఇంట ఆనందాలు నింపాలని కోరుకుంటూ మరోసారి అందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.


# తేలిపోయిన ముంబై బ్యాటర్లు

## 36 పరుగుల తేడాతో గుజరాత్ భారీ విజయం




అహ్మదాబాద్: ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ బోణీ కొట్టింది. ముంబయి ఇండియన్స్తో జరిగిన మ్యాచ్లో 36 పరుగుల తేడాతో విజయం సాధించింది. 197 లక్ష్యఛేదనలో ముంబయి 160/6 స్కోరుకు పరిమితమైంది. ముంబయి బ్యాటర్లలో సూర్యకుమార్ యాదవ్ (48), తిలక్ వర్మ (39) మాత్రమే రాణించారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 2, మహ్మద్ సిరాజ్ 2, కగిసో రబాడ, సాయి కిషోర్ తలో వికెట్ పడగొట్టారు.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 లో భాగంగా ఇవాళ ముంబై ఇండియన్స్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య కీలక మ్యాచ్ జరిగింది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో సొంత గడ్డను గుజరాత్ టైటాన్స్ ఉపయోగించుకుంది. ఈ నేపథ్యంలోనే%ౌ% సొంత గడ్డపై ముంబై ఇండియన్స్ జట్టును తుక్కుతుక్కు చేసింది గుజరాత్ టైటాన్స్. ఏకంగా 36 పరుగుల తేడాతో%ౌ% ముంబై ఇండియన్స్ పై గ్రాండ్ విక్టరీ కొట్టింది గుజరాత్ టైటాన్స్. బ్యాటింగ్ అలాగే బౌలింగ్ లో రాణించిన గుజరాత్ టైటాన్స్%ౌ% చివరికి విజయాన్ని కూడా దక్కించుకుంది. గుజరాత్ పై చేజింగ్ చేస్తున్న నేపథ్యంలో%ౌ% 20 ఓవర్లాడిన ముంబై ఇండియన్స్ 6 వికెట్లు నష్టపోయి 160 పరుగులు మాత్రమే చేసింది. దీంతో 36 పరుగుల తేడాతో ఓడిపోయింది ముంబై ఇండియన్స్.













### తేలిపోయిన ముంబై ఇండియన్స్ బ్యాటర్లు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్లో భాగంగా ఇవ్వాళ జరిగిన మ్యాచ్ లో మాజీ కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు%ౌ% ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా కూడా దారుణంగా విఫలమయ్యారు. రోహిత్ శర్మ నాలుగు బంతుల్లో 8 పరుగులు చేసి సిరాజ్ బౌలింగ్ లో వికెట్ కోల్పోయాడు. దీనికి సంబంధించిన వీడియో కూడా వైరల్ అవుతుంది. అలాగే ముంబై ఇండియన్స్ మరో ఓపెనర్ రికెల్టన్ 9 బంతులు ఆడి కేవలం 6 పరుగులు చేశాడు. ఇతను కూడా మహమ్మద్ సిరాజ్ బౌలింగ్ లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత మిడిల్ ఆర్డర్ లో వచ్చిన తిలక్ వర్మ అలాగే సూర్య కుమార్ యాదవ్ జట్టును గెలిపించే దిశగా% అడుగులు వేశారు.

కానీ ఈ ఇద్దరినీ తెలివిగా ప్రసిద్ పెవిలియన్ కు పంపాడు. ఈ మ్యాచ్ లో తిలక్ వర్మ 36 బంతుల్లో 39 పరుగులు చేశాడు. ఇందులో ఒక సిక్సర్ తో పాటు మూడు బౌండరీలు ఉన్నాయి. అటు సూర్య కుమార్ యాదవ్ 28 బంతుల్లోనే 48 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సిక్సర్లతో పాటు ఒక బౌండరీ ఉంది. ఇక ఇది ఇలా ఉండగా%ౌ% ఇవాల్టి మ్యాచ్ లో మొదటి బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్%ౌ% భారీ స్కోరే చేసిందని చెప్పవచ్చు . నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయిన గుజరాత్ టైటాన్స్ 196 పరుగులు చేసింది టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ (63బీ 41 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సు) అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. శుభ్మన్ గిల్ (38బీ 27 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), జోస్ బట్లర్ (39బీ 24 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. కగిసో రబాడ (7), సాయి కిషోర్ (1) నాటౌట్గా నిలిచారు. ముంబయి బౌలర్లలో హార్దిక్ పాండ్య 2, ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, ముజీబుర్ రెహమాన్, సత్యనారాయణ రాజు తలో వికెట్ పడగొట్టారు. . గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లలో సాయి సుదర్శన్ 41 బంతుల్లో 63 పరుగులు చేసి దుమ్ము లేపాడు. ఇందులో రెండు సిక్సర్లతో పాటు నాలుగు బౌండరీలు ఉన్నాయి. కాగా ఈ విజయంతో%ౌ% గుజరాత్ ఖాతాలో రెండు పాయింట్లు పడ్డాయి. అటు ముంబై ఇండియన్స్ వరుసగా రెండో ఓటమిని చవిచూసింది.



సూర్య
హైదరాబాద్
ఆదివారం
30 మార్చి 2025
10
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# యూనిక్ స్టోరీ, స్క్రీన్ ప్లేతో వస్తున్న "28జ"

## - డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్



"పొలిమేర" చిత్రం విజయంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు డా. అనిల్ విశ్వనాథ్. ఆయన దర్శకత్వం వహించిన మొదటి సినిమా "28C" ఏప్రిల్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఎమోషనల్‌గా సాగే అద్భుతమైన ప్రేమ కథతో తెరకెక్కిన ఈ చిత్రంలో నవీన్ చంద్ర హీరోగా నటిం చగా.. షాలినీ వడ్నికట్టి హీరోయిన్‌గా కనిపించనుంది. "28C" చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. జరిగిన ఇంటర్వ్యూలో ఈ మూవీ హైలైట్స్ తెలిపారు డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్.

28°C" సినిమాతో నాకు ఎమోషనల్ కనెక్షన్ ఉంది. ఇది మొదటి సినిమా. స్క్రిప్ట్ ను బాగా లవ్ చేశాను. 2017లో స్టార్ట్ చేశాం. క్వాలిటీ పరంగా రాజీ పడకపోవడంతో బడ్జెట్ పెరిగింది. 2020 మేలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేశాం. మార్చి లో లాక్ డౌన్ వచ్చింది. ఆ తర్వాత సినిమాల రిలీజ్ ల పరిస్థితి ఎలా మారిందో మీకు తెలుసు. ఓటీటీకి ఆఫర్స్ వచ్చాయి గానీ మేము సినిమాకు పెట్టిన ఖర్చుకు వారు ఆడిగిన రేట్ కు సంబంధం లేదు. అందుకే మూవీని ఓటీటీకి ఇవ్వలేదు. పైగా మా సినిమాను థియేటర్స్ లో రిలీజ్ చేసుకోవా లనే కోరిక ఉండేది. ఏది జరిగినా మన మంచికే అనుకుంటా. 28°C సినిమా ఇప్పుడు రిలీజ్ కావడం వల్ల మంచే జరిగిందని భావిస్తా

ఇద్దరు మెడికల్ స్టూడెంట్స్ మధ్య జరిగే ప్రేమ కథ ఇది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, సూపర్ న్యాచరల్ షేడ్స్ ఉంటాయి. మెడికల్ గా 28ళీ%జ% అనే అంశాన్ని కథలో మిక్స్ చేశాం. బ్రెయిన్ డ్యామేజీ అయిన వారు ఎక్కువ వేడి, చల్లదనం తట్టుకోలేరు. అది థియరీగా ఉంది. ఈ అంశాన్ని సినిమా కోసం ఎఫెక్టివ్ గా ఉపయోగించాం. టైటిల్ కనిపించే ప్రశ్నార్థకం మిమ్మల్ని సినిమా చివరి వరకు క్యూరియాసిటికి గురిచేస్తుంది.

ఈ సినిమాను మొదట అడివి శేష్ కోసం అనుకున్నాం. అయితే శేష్ క్షణం తర్వాత బిజీ అవడం వల్ల కుదరలేదు. నవీన్ చంద్రకు స్క్రిప్ట్ చెబితే ఆయనకు బాగా నచ్చి చేసేందుకు ముందుకొచ్చారు. జార్జియాలో 25 డేస్ షూటింగ్ చేశాం. ఆ షెడ్యూల్ కోసం మేము పడిన కష్టం మాటల్లో చెప్పలేను. అనివార్య కారణాలతో రెండుసార్లు జార్జియాకు వెళ్లకుండా అధికారులు తిరిగి పంపేశారు.

# లవ్ యువర్ ఫాదర్ ప్రీ రిలీజ్

దివంగత లెజెండరీ సింగర్ బాలసుబ్రహ్మణ్యం తనయుడు సింగర్ చరణ్ చాలా ఏళ్ళ తర్వాత 'లైఫ్' (లవ్ యువర్ ఫాదర్) అనే సినిమాతో మళ్ళీ రీ ఎంట్రీ ఇస్తున్నారు. మనీషా ఆర్ట్స్, అన్నపరెడ్డి స్టూడియోస్ బ్యానర్స్ పై కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ, రామస్వామి రెడ్డి నిర్మాతలుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో ఈ లైఫ్ (లవ్ యువర్ ఫాదర్) సినిమా రాబోతుంది. శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియా.. వంటి నటీ నటులు ఈ సినిమాలో ముఖ్య పాత్రలు పోషించారు.

# 'ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ'తో ఆమనికి జాతీయ అవార్డు రావాలి

మురళీ మోహన్, ఆమని ప్రధాన పాత్రధారులుగా ఉషారాణి మూవీస్ బ్యానర్ మీద వల్లూరి రాంబాబు నిర్మాతగా టి.వి. రవి నారాయణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ'. ఈ చిత్రానికి రాహుల్ శ్రీవాస్తవ్ కెమెరామెన్‌గా పని చేశారు. కార్తిక్ కోడకండ్ల సంగీతాన్ని అందించారు. ఎం. రవి కుమార్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేశారు. ఈ మూవీ టైటిల్ పోస్టర్ రిలీజ్ ఈవెంట్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబికా కృష్ణ, రేలంగి నరసింహారావు వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం.. మురళీ మోహన్ మాట్లాడుతూ .. 'డొక్కా సీతమ్మ వంటి మహనీయురాలి కథతో సినిమాను చేస్తున్నాం. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది. వచ్చిన ప్రతీ ఒక్కరికీ కడుపునిండా అన్నం పెట్టి పంపేవారు. ఇలాంటి గొప్ప వారి గురించి ప్రస్తుత తరానికి తెలియాలి. డైరెక్టర్ రవి చాలా రీసెర్చ్ చేసి ఈ కథను తయారు చేశారు. ఆమని చాలా మంచి ఆర్టిస్ట్. అలాంటి గొప్ప ఆర్టిస్ట్‌కు డొక్కా సీతమ్మ పాత్ర వచ్చింది. ఆమనికి ఈ సినిమాతో జాతీయ అవార్డు రావాలి. అందరూ ఈ సినిమాను చూడాలి. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు.





# యువతను ఆకట్టుకునే 'మధురం'

యంగ్ హీరో ఉదయ్ రాజ్, వైష్ణవి సింగ్ జంటగా శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై రాజేష్ చికిలే దర్శకత్వంలో అభిరుచి గల నిర్మాత యం.బంగార్రాజు నిర్మించిన చిత్రం మధురం. ఎ మెమొరబుల్ లవ్ అనేది ట్యాగ్ లైన్. టీనేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ చిత్రం.. ఇప్పటికే షూటింగ్ తో సహా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుని విడుదలకు రెడీ అవుతోంది. ఏప్రిల్ 18న గ్రాండ్ గా థియేటర్లలో విడుదల కానుం ది. ఈ సందర్భంగా హీరో ఉదయ్ రాజ్ మాట్లాడుతూ.. ' శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్స్ అధినేత బంగా ర్రాజు ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. అలాగే దర్శకుడు రాజేష్ అత్యద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. మా కెమెరామెన్ మనోహర్ ఎక్సలెంట్ ఫోటోగ్రఫీ చేశారు. అలాగే మా మ్యూజిక్ డైరెక్టర్ వెంకీ వీణ సూపర్బ్ సాంగ్స్ ఇచ్చారు. మధురం ఎ మెమొరబుల్ లవ్.. ఇట్స్ ఎ క్లీన్ యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్.. అందరూ ఎంజాయ్ చేసే విధంగా ఈ చిత్రం ఉంటుంది. ఈ సినిమా నాకు టర్నింగ్ పాయింట్ అవుతుంది" అని అన్నారు.



# మంచి కథలకు, కొత్త టాలెంట్ ని ఎంకరేజ్ చేయడానికి గొప్ప వేదిక 'కథాసుధ'

'కొత్తవారిని తయారు చేయడంలో ఆనందం వేరు. మంచి కథలకు, కొత్త టాలెంట్ ని ఎంకరేజ్ చేయడానికి కథాసుధ గొప్ప వేదిక'అన్నారు దర్శకేంద్రుడు కే రాఘవేంద్రరావు. కే రాఘవేంద్రరావు,



దర్శకుడు సతీష్ వేగేశ్న సూపర్ విజన్‌లో ఈటీవీ విన్‌లో ప్రసారం కానుంది కథాసుధ. ప్రతి అదివారం ఓ అద్భుతమైన కథతో అలరించబోతోంది. 'కథాసుధ' కి సంబధించిన టైటిల్, ప్రోమో లాంచ్ ఈవెంట్ ఈ రోజు గ్రాండ్‌గా జరిగింది. ఈ ఈవెంట్ లో బ్లాక్ బస్టర్ డైరక్టర్ అనిల్ రావిపూడి, డైరెక్టర్ సతీష్ వేగ్నేశ, బివిఎస్ రవి, తనికెళ్ళభరణి తో పాటు కథాసుధ టీం అంతా పాల్గొన్నారు. దర్శకేంద్రుడు కే రాఘవేంద్రరావు మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. బిగినింగ్ డేస్ లో దర్శకుడు కావాలని అవకాశాల కోసం చాలా ఇబ్బంది పడతాం. ఎన్నో సక్సెస్ఫుల్ సినిమాలు తీసిన తర్వాత నాకు ఒక ఆలోచన వచ్చింది. పాత నీరు వెళ్లి కొత్త నీరు రావడం సహజం. మనం ఫ్యూచర్ లో ఏం చేయాలి అని ఆలోచిస్తున్నప్పుడు ..అప్పుడే ఈటీవీ కూడా స్టార్ట్ అయింది.













































**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**